# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు    చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 547 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :సోమవారం 14 ఏప్రిల్ 2025 DIGITAL EDITION


# 100 ఏళ్లు గుర్తుండేలా భూభారతి




ప్రజా గొంతుక డెస్క్ భూభారతి పోర్టల్‌ను సోమవారం జాతికి అంకితం చేస్తామని సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. భూభారతి అమలుపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు.మాట్లాడుతూ.. సామాన్య రైతుకు కూడా అర్థమయ్యేలా భూభారతి ఉండాలని అన్నారు. భూభారతి కనీసం 100 ఏళ్ల పాటు గుర్తుండిపోతుందని ధీమా వ్యక్తం చేశారు. అత్యాధునికంగా భూభారతి వెబ్‌సైట్ ఉండాలని.. భద్రతాపరమైన సమస్యలు రాకుండా పకడ్బందీగా ఉండాలని తెలిపారు. భూభారతి నిర్వహణ విశ్వసనీయత సంస్థకు అప్పగించాలని ఆదేశించారు

## బండి సంజయ్‌పై టీపీసీసీ చీఫ్ ఫైర్

ప్రజా గొంతుక డెస్క్ బండిసంజయ్‌పై టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ ఫైరయ్యారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చే నిధులపై చర్చకు సిద్ధమా సంజయ్ అని సవాల్ విసిరారు.సన్నబియ్యం పంపిణీని బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఇవ్వాలని మోదీకి లేఖ రాసే దమ్ముందా అని ప్రశ్నించారు. బీసీల 42 శాతం రిజర్వేషన్ల చట్ట బద్ధత కోసం మోదీని అడిగే ధైర్యం ఉందా.. అని నిలదీశారు.'దేశ వ్యాప్తంగా జనగణన తోపాటు.. కుల గణన చేపట్టాలని మోదీకి లేఖ రాయగలవా? కేంద్రమంత్రులు సంజయ్, కిషన్ రెడ్డి తెలంగాణ అభివృద్ధికి సహకరించాల్సింది పోయి.. అడుగడుగునా అడ్డుపడడం సిగ్గుచేటు. అభివృద్ధి, సంక్షేమం.. రెండు కళ్ల సిద్ధాంతంతో పనిచేస్తున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిరాధార ఆరోపణలు చేస్తే సహించేది లేదు. మా సహనాన్ని చేతగానితనంగా తీసుకోవద్దు' అని మహేశ్ గౌడ్ వార్నింగ్ ఇచ్చారు.





## ధృతరాష్ట్రుడిగా మారిన జానారెడ్డి..

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తాను భువనగిరి పార్లమెంటు స్థానం విజయంలో కీలక పాత్ర వహించానని, తాను ప్రచార బాధ్యతలు చేపట్టినద్వారా కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిందని చెప్పారు. "భువనగిరి సీట్ బీజేపీకి వచ్చేదని సర్వేలు స్పష్టంగా సూచించాయి. కానీ నేను ప్రచారంలో మళ్లీ ఫలితాన్ని తారుమారు చేయగలిగాను," అని ఆయన అన్నారు.

రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సాధన కోసం తన సోదరుడు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మంత్రి పదవిని త్యాగం చేసిన చరిత్రను గుర్తు చేశారు. "ఆదిశ్టానం నాకు మంత్రి పదవి ఇస్తే దాన్ని బాధ్యతగా స్వీకరిస్తాను. యాదాద్రి జిల్లా అభివృద్ధికి నా వంతు కృషి చేస్తాను," అని తెలిపారు.

అలాగే, తాను ఎప్పుడూ మంత్రి పదవిని కోరలేదని, అడగలేదని స్పష్టం చేశారు. "భారత క్రికెట్ జట్టులో ఇద్దరు అన్నదమ్ములు ఆడిన సందర్భాలు ఉన్నాయే గానీ, ఒకే కుటుంబం నుంచి ఇద్దరు నేతలు ఉంటే తప్పేంటి?" అని ప్రశ్నించారు.

తనపై ఉన్న నమ్మకంతోనే మంత్రి పదవి లేని తనకే భువనగిరి పార్లమెంట్ సెగ్మెంట్‌కి ప్రచార బాధ్యతలు అప్పగించారని పేర్కొన్నారు. "గత ఎన్నికల్లో ప్రతి పార్లమెంట్ నియోజకవర్గానికి ఓ మంత్రిని ఇన్‌ఛార్జ్‌గా పెట్టారు. నేను మంత్రి పదవిలో లేకపోయినా, భువనగిరి బాధ్యత నాకు ఇవ్వడం వింత కాదా? ఇదే నా సామర్థ్యానికి నిదర్శనం," అని అన్నారు. రాజకీయాల్లో సామర్థ్యం కీలకమని, అలాగే నాయకుల కృషి పట్ల గుర్తింపు కూడా ఉండాలని సూచించారు. "సమర్థత ఉన్నవారికి పదవులు ఇవ్వాలి," అని తన అభిప్రాయాన్ని వెల్లడించారు.



## కాంగ్రెస్ పాలనకు ప్రజలువిసిగిపోయారు

ప్రజా గొంతుక డెస్క్ రేవంత్ పాలనపట్ల ప్రజలు విసిగిపోయారని ఇప్పటికి ఇప్పుడు ఎన్నికలు వస్తే బీఆర్ఎస్ ప్రభంజనం సృష్టిస్తుందని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ ఎంత స్పీడ్ గా కాంగ్రెస్ పార్టీ గెలిచిందో అంతే స్పీడ్ గా గ్రౌండ్లో కుప్పకూలిందని అన్నారు. రేవంత్ రెడ్డి వచ్చాక ఆస్తులు అమ్ముదామన్న, కుదవ పెడదామన్నా వీలు లేకుండా పోయిందని గ్రామాల్లో ఆర్థిక వ్యవస్థను నాశనం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందని అన్నారు. వ్యాపారాలు పూర్తిగా నడవడం లేదని ఏ వ్యాపారిని అడిగినా వ్యాపారం లేదు అంటున్నారని అన్నారు.

## ఏడాదిలోగా కలనునెరవేరుస్తా



ప్రజా గొంతుక డెస్క్ ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ తన సొంత నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ నియోజకవర్గంలో వంద పడకల హాస్పిటల్‌కు శంకుస్థాపన చేశారు.మంత్రి నారా లోకేశ్ మాట్లాడుతూ ఆసక్తికర కామెంట్స్ చేశారు. మంగళగిరి ప్రజల మనసు గెలుచుకునేందుకు.. చాలా కష్టపడ్డానని గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి ఉండాలని సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు చేశారని వెల్లడించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు సైతం టిడిపి పార్టీ తరఫున ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్లు మంత్రి నారా లోకేశ్ గుర్తు చేశారు.40 ఏళ్ల తర్వాత 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి నేను శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది. మంగళగిరి ప్రజల మూడు దశాబ్దాల కల వంద పడకల ఆసుపత్రి. ఏడాదిలోగా ఆ కలను నెరవేరుస్తామని ఈ సందర్భంగా చెప్పాను.

## ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి



ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డి లాంటి మోసపూరిత నేతను నమ్మిన ఫలితంగా తీవ్రంగా మోసపోయారని, రాష్ట్రానికి చివరికి చేతిలో మిగిలింది చిప్పే అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.ఒక్కసారి మోసపోతే అది మోసగాడి తప్పు, కానీ పదేపదే మోసపోతే అది మన తప్పవుతుంది. కాబట్టి ఈసారి ఎలాంటి ఎన్నిక వచ్చినా కాంగ్రెస్‌ను తిప్పికొట్టాలి" అని ప్రజలను హెచ్చరించారు.జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పండి."ఒకే తప్పును మళ్లీ చేయొద్దు. జీహెచ్ఎంసీతో పాటు రానున్న అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్‌ను తిరస్కరించండి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు.



# వరి లో అధిక దిగుబడులకు రీసర్చ్ వెరైటీ సిద్ధ

వడిచర్ల గ్రామంలో రీసెర్చ్ వరి సిద్ధ రైతు ప్రదర్శన క్షేత్రం
ప్రజాగొంతుక న్యూస్/లింగాల ఘణపురం :

సుమన్ సీడ్స్ వారి రీసెర్చ్ వరి సిద్ధ వెరైటీ అధిక పిలకలతో పాటు అన్ని రకాల తెగుళ్లను తట్టుకొని అధిక దిగుబడి ఇస్తుందన్ని కంపని మేనేజర్ రూపిరెడ్డి శ్రీనివాస్ అన్నారు.మండలంలోని వడిచర్ల గ్రామానికి చెందిన రైతు గండి శ్రీనివాస్ వ్యవసాయ క్షేత్రంలో సుమన్ సీడ్స్ వారి రీసెర్చ్ వరి సిద్ధ యొక్క వరి పంట ప్రదర్శన క్షేత్రంను ఆదివారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు.ఈ రైతు క్షేత్ర ప్రదర్శనకు సమీప గ్రామాలనుండి రైతు సదస్సుకు సుమారు 250-300 మంది రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కంపని సేల్స్ ఆఫీసర్ గాజుల పాటి విరోజీ,రైతులు మరియు డీలర్లు పాల్గొన్నారు.

# 727 కిలోల గంజాయి పట్టివేత

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం విశ్వసనీయ సమాచారం మేరకు కొత్తగూడెం వన్టౌన్ పోలీసులు సీసీఎస్ పోలీసులు సంయుక్తంగా కొత్తగూడెం 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శేషగిరినగర్ వద్ద నిర్వహించిన వాహన తనిఖీలలో యూపీ 82 ఏటి9894 అను నంబరు గల లారీని ఆపి తనిఖీ చేయగా అందులో 727.360 కిలోల ప్రభుత్వ నిషేదిత గంజాయిని గుర్తించడం జరిగింది. సుమారుగా 3,63,68,000/- రూపాయల విలువ గల ఇట్టి గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకోవడమైనది.లారీలో ఉన్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు.శివమ్ గుప్తా,40 సంవత్సరాలు, రియల్ ఎస్టేట్ వ్యాపారి, . జగదీష్పుర, బోదలా పోలీస్ స్టేషన్, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను వ్యక్తి ఈ రోజు పట్టుబడిన లారీ డ్రైవర్ భూరి సింగ్ %బా/శీ%. డాక్ సింగ్, 38 సంవత్సరాలు, నాగుల బుద్ధ గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ మరియు రవి కుమార్, తండ్రి. కమల్ సింగ్, 33 సంవత్సరాలు, భోగిపురం గ్రామం, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ అను ఇద్దరు వ్యక్తులకు నగదును ఇచ్చి ఏ ఎస్ ఆర్ జిల్లా, చింతూరు మండలంలోని తులసిపాక గ్రామ అటవీ ప్రాంతంలో నిషేదిత గంజాయిని లోడ్ చేసుకొని రావాల్సిందిగా చెప్పి పంపినాడు. వీరిరువురు తులసిపాక చేరుకుని అక్కడ ఏడుగురి వద్ద నుండి 727.360 కేజీల గంజాయిని లారీ క్యాబిన్ ట్రక్ నకు మధ్య భాగంలో ఎవరికీ కనపడకుండా ఒక ఛాంబర్ లాగా తయారు చేసి అందులో అమర్చుకుని తిరిగి భద్రాచలం,ఖమ్మం, హైదరాబాద్ మీదుగా ఆగ్రాకు నిషేధిత గంజాయిని తరలిస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో కొత్తగూడెం1టౌన్ సిసిఎస్ పోలీసులు వీరిని పట్టుకోవడం పట్టుకున్నారు. నిషేధిత గంజాయిని అమ్మిన వ్యక్తులపైన,కొనుగోలు చేసిన వ్యక్తులు రవాణా చేస్తున్న వ్యక్తులపై కేసు నమోదు చేసి రవాణాకు ఉపయోగించిన లారీ నీ మొబైల్ ఫోన్లను కూడా సీజ్ చేశారు.ట్టుబడిన ఇద్దరు.భూరి సింగ్ తండ్రి.డాక్ సింగ్,38 సంవత్సరాలు, నాగుల బుద్ధ గ్రామం, మల్ పురా పోలీస్ స్టేషన్,ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్ రవి కుమార్,తండ్రి.కమల్ సింగ్, 33 సంవత్సరాలు, భోగిపురం గ్రామం,షాగంగా పోలీస్ స్టేషన్,ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్. కొనుగోలు చేసిన వ్యక్తి శివమ్ గుప్తా,జగదీష్పుర, ఆగ్రా జిల్లా, ఉత్తరప్రదేశ్.అమ్మిన వ్యక్తులు కొర్రా సీతా రాములు,వంతాల విశ్వనాధ్,వంతాలబాబూరావు.కిలో చిన్నారావు, కిలో సాయి బాబు, కిలో శంకర్ రావు,భద్రి. పట్టుబడిన ఇద్దరూ వ్యక్తులను జ్యుడిషియల్ రిమాండ్ నిమిత్తం కోర్టు నకు తరలించడం జరిగినది. నిషేధిత గంజాయి అక్రమ రవాణాను సమర్థవంతంగా అడ్డుకుని నిందితులను చాకచక్యంగా పట్టుకున్న కొత్తగూడెం టౌన్ సీఐ కరుణాకర్, ఎస్సై విజయ, సిసిఎస్ ఇన్స్పెక్టర్ రమాకాంత్, ఎస్సైలు ప్రవీణ్, రామారావు.సిబ్బందిని ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ప్రత్యేకంగా అభినందించారు.




# పోగొట్టుకున్న 10 సెల్ ఫోన్ లను తిరిగి అప్పగిస్తున్న కొండమల్లేపల్లి పోలీసులు

ప్రజా గొంతుక న్యూస్ ఏప్రిల్ 13 కొండమల్లేపల్లి.

తేది. 13.04.2025 ఈ మధ్యకాలంలో తేదీ 06-05-2024 దేవరకొండ నివాసి అయిన కలిమెల కళావతి అనే మహిళ, తేది 29-07-2024 నాడు కొండమల్లేపల్లి మండలం జోగ్య తండా నివాసి అయిన రామవతు బాలు, తేది 04-10-2024 నాడు హైదరాబాద్ హయత్ నగర్ నివాసి అయిన పెద్దిశెట్టి మహేందర్, నేరడుగొమ్ము మండలం అజ్మాపురం నివాసి అయిన బుసుపాక ఫణీంద్ర, తేది 26-10-2024 నాడు కొండమల్లేపల్లి మండలం డిఎం కుంట కు చెందిన ఏకుల రాజేందర్, తేది 16-01-2025 నాడు గుమ్మడవెల్లి గ్రామానికి చెందిన బోడ సత్తయ్య, తేది 13-03-2025 నాడు మహబూబ్నగర్ సింగారం గ్రామ నివాసి అయిన కాట్రావత్ అచ్చాలి, హైదరాబాద్ సరూర్నగర్ నివాసి అయిన ఇస్లావత్ గణేష్, గుర్రంపోడు మండలం పాల్వాయికి చెందిన కట్టెబోయిన శివ, మరియు తేది 19-03-2025 నాడు హైదరాబాద్ సైదాబాద్ కు చెందిన రామావత్ దీప్లా వీరందరూ వారి వారి పనుల మీద కొండమల్లేపల్లి కి వచ్చి వాళ్ళ సెల్ఫోన్ పోగొట్టుకొని కొండమల్లేపల్లి పోలీస్ స్టేషన్కు వచ్చి దరఖాస్తు ఇవ్వగా ఈ మధ్య కొత్తగా వచ్చిన సిఇఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన సెల్ఫోన్లను %ఱతీఎవ శీబ్% చేసి దొరికిన వారి దగ్గర నుంచి తెప్పించుకొని తిరిగి ఈరోజు ఒకేసారి 10 మంది బాధితుల సెల్ఫోన్లను వాళ్లకు అప్పగించడం జరిగినది.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న బండ్ల సాయి సాకేత్ రెడ్డి.

కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు పటేల్ ప్రభాకర్ రెడ్డి, పిఎసిఎస్ ఛైర్మెన్ సుభాన్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయం మల్దకల్ లో అమరావాయి నాగర్ దొడ్డి పెద్దోడ్డి అడవిరావల్ చెర్వు నేతోనిపల్లి తండా నేతోనిపల్లి దాసరిపల్లి గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పెద్దపల్లి అజయ్, మద్దెలబండ వీరన్న, నారాయణ, దాసరి పల్లి భరత్ రెడ్డి, పాగుంట నవీన్ కుమార్రెడ్డి,వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.







# సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

ప్రజాగొంతుక(మెదక్ ప్రతినిదిఏప్రిల్ 13)



మెదక్ జిల్లా హవెలి ఘన్పూర్ మండలం లోనిసర్ధన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.ఆదివారం హవేలీ ఘన్పూర్ మండల కేంద్రంలోని సర్ధాన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత వైద్యాధి కారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు.ఆసుపత్రిలో వైద్య సేవలు మెరుగుపడాలని , రోగుల సంఖ్య పెరగాలని అన్నారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో ప్రసవాల సంఖ్య పెంచేలా ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, లేబర్ రూమ్ లో సదుపాయాలు కల్పించాలని అన్నారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట , ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న...

ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):

గద్వాల నియోజకవర్గం - కేటిదొడ్డి మండలం గంగన్ పల్లి ఉమ్మిత్యాల ఉమ్మిత్యాలతండా కూచినేర్ల గట్టు మండలం వాయిల్ కుంట తండా గ్రామాలలో జరిగిన వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులకు అక్షంతలు వేసి శుభాకాంక్షలుతెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గారి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వీరి వెంట మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, మాజీ సర్పంచ్ లు వెంకట కిషన్, సత్యన్న, సదాశివారెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి,పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్,ఆయా గ్రామాల నాయకులు,కార్యకర్తలు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# శివ, కేశవుల కల్యానానికి సిద్ధం అవుతున్న గోటి తలంబ్రాలు

గజ్వేల్ గల్లీ గల్లీలో గోటి తలంబ్రాల కార్యక్రమం ప్రారంభమైందన్న
సంస్థ అధ్యక్షులు, భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

గజ్వేల్ లో ప్రసిద్ధి చెందిన సీతారామ, ఉమామహేశ్వరుల ఈనెల 22న జరుగును. కల్యానానికి గోటి తలంబ్రాలు గత సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అందించాలని శ్రీరామకోటి భక్త సమాజం సంస్థ శ్రీకారం చుట్టింది. భద్రాచల రాముని కళ్యానానికి అందించాము మన ప్రాంతంలో జరిగే కల్యానానికి అందించలెమా అని భక్తుల కోరిక మేరకు రెండోసారి గోటి తలంబ్రాల కార్యక్రమం గజ్వేల్ పట్టణంలో పెద్ద ఎత్తున జరుగుతుంది.గజ్వేల్ లోని ప్రతి ఇంటిలో రామనామ స్మరణ చేస్తూ భక్తులు గోటితో వడ్లను ఓలిచి ఆదివారం నాడు సంస్థ వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజుకు అందజేశారు. గోటి తలంబ్రాల్లో పాల్గొనడం ఎన్నో జన్మల పుణ్యామో అని కొనియాడారు. మా చేతులతో ఓలిచి మా రామయ్య, శివయ్యా కల్యానానికి అందించే భాగ్యం కలగడం ఎంత అదృష్టమో అని భక్తులు ఆనందాన్ని వెలుబుచ్చారు.





# వివాహ వేడుకలకు హాజరైన...

ఆల్ ఇండియా అంబెద్కర్ సంఘం గట్టు మండల అధ్యక్షులు బలిగేర మోజెష్, బలిగేర సునంద్ యువ నాయకులు, గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా గొంతుక):

జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండల ఇందువాసి గ్రామానికి చెందిన ముని వివాహానికి హాజరై నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# మర్తమ్మ అనారోగ్యంతో మృతి...

గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా గద్వాల మండల పరిధిలో గోన్పాడు గ్రామానికి చెందిన మార్తమ్మ అనారోగ్యంతో కొన్నిరోజులుగా బాధపడుతూ..గద్వాల జిల్లా గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ ఉండగా ఇక్కడ డాక్టర్ల సూచనసలహాలమేరకు..మురుగైన వైద్యం కోసం కర్నూల్ హాస్పిటల్ కి తరలించారు. తరలించిన అనంతరం కర్నూల్ గవర్నమెంట్ హాస్పటల్లో నేడు చనిపోవడం జరిగింది. ఈమె చనిపోయిన విషయాన్ని తెలుసుకున్న ఆ గ్రామానికి చెందిన గ్రామ మహిళ సంఘలు ఆర్థిక సహాయం 7500 రూపాయలు సహాయం చేయడం జరిగింది. అలాగే ఆమె చాలా మంచి మనిషి అని గ్రామ పెద్దలు చర్చి సంఘం పెద్దలు అంటూ..ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# .వివాహ వేడుకల్లో పాల్గొన్న...

-ఎన్ హెచ్ పి ఎస్ జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గంలోని నేడు మేకలసోంపల్లి,దాసరిపల్లి, ఉలిగేపల్లి, మల్దకల్,ఐజ,గొర్లఖాన్ దొడ్డి,ఆరగిద్ద,అల్లపాడు పలు గ్రామాలలో వివాహ శుభకార్యానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ ముఖ్య అతిథిగాహాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి,గద్వాల పట్టణ నాయకులు గౌని శ్రీనివాస్ యాదవ్,మల్దకల్ మండల అధ్యక్షులు విష్ణు, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, నాయకులు వెంకటేష్, గొర్ల తిమ్మప్ప, నాగేష్, భూపతి నాయుడు, బీచుపల్లి నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# . తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఏప్రిల్ 21, 22న శంషాబాద్‌లో

. భద్రతలేని పనుల్లో నిర్మాణ కార్మికుల బతుకులు అసురక్షితం: పానుగంటి పర్వతాలు. వలస కార్మికుల దోపిడీపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి: ఏఐటీయూసీ డిమాండ్
. శంషాబాద్ మహాసభలను విజయవంతం చేయండి: ఆహ్వాన సంఘం పిలుపు. రాష్ట్రవ్యాప్తంగా భవన కార్మికుల కోసం ఉద్యమానికి సన్నాహాలు
. నిర్మాణ రంగ కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ పోరాటానికి సిద్ధం. షాద్ నగర్ లో మహాసభల పోస్టర్ విడుదల, కార్మిక సమస్యలపై నేతల ఆందోళన
షాద్ నగర్, ఏప్రిల్ 13(ప్రజా గొంతుక)



తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు ఈ నెల 21, 22 తేదీలలో శంషాబాద్ పట్టణంలోని ఎలైట్ హోటల్‌లో జరుగనున్న నేపథ్యంలో, ఆ మహాసభలను ఘనవంతంగా నిర్వహించాల్సిన అవసరం ఉందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మరియు మహాసభల ఆహ్వాన సంఘం రాష్ట్ర అధ్యక్షులు పానుగంటి పర్వతాలు పేర్కొన్నారు.ఆదివారం షాద్ నగర్ పట్టణంలో, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీను ఆధ్వర్యంలో మహాసభల వాల్ పోస్టర్లను విడుదల చేసిన అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో పర్వతాలు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "భవన నిర్మాణ రంగంలో పని చేస్తున్న లక్షలాది మంది కార్మికులకు శ్రమ భద్రత లేకుండా పోయింది. ప్రమాదవశాత్తు జరిగిన మరణాలకి, అంగవైకల్యాలకు బాధ్యత వహించేవారు లేకుండా పోతున్నారు. వలస కార్మికులు అత్యల్ప వేతనాలకు, రక్షణ పరికరాలు లేకుండా బహుళ అంతస్తుల్లో పని చేయాల్సి వస్తోంది," అని ఆవేదన వ్యక్తం చేశారు.శ్రమదోపిడీ చేస్తున్న కార్పొరేట్ నిర్మాణ కంపెనీలపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసిన ఆయన, "ప్రమాదాల్లో మరణించిన కార్మికుల మృతదేహాలను రాత్రికి రాత్రే స్వస్థలాలకు తరలించి ఎక్స్ గ్రేషియా ఇవ్వకుండా తప్పించుకుంటున్న కంపెనీలపై కఠిన పోరాటాలు నిర్వహిస్తాం," అని హెచ్చరించారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఎం. శ్రీను మాట్లాడుతూ, "షాద్నగర్ నియోజకవర్గ పరిధిలో నిర్మాణ కార్మికుల హక్కుల కోసం గతంలో ఎన్నో పోరాటాలు చేశాం. పలుచోట్ల కార్మికులకు ఎక్స్ గ్రేషియా ఇప్పించడంలో విజయం సాధించాం," అని గుర్తు చేశారు.ఈ మహాసభల్లో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై విశ్లేషణ చేసి, భవిష్యత్తు కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని ప్రవీణ్ గౌడ్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా సమష్టిగా పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.పోస్టర్ విడుదల కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు ఎం. శ్రీను నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్రబాబు, సిపిఐ మండల కార్యదర్శి లింగం నాయక్, గోవింద నాయక్, గడ్డం జంగయ్య, రమేష్, రాజు నాయక్, శంకర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు పవన్ చౌహాన్, జిల్లా కార్యదర్శి ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్లాస్ ఖాన్ పేటలో వైభవంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హోమం

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ దంపతుల ఆధ్వర్యంలో హోమం నిర్వహణ ప్రజా గొంతుక/షాద్ నగర్



శ్రీ మహావిష్ణువు, లక్ష్మీదేవిని కలిపి ఆరాధించే దైవిక కార్యక్రమంగా పేర్కొనబడే శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి హోమం, ఎక్లాస్ ఖాన్ పేట గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించబడింది. కేశంపేట మండలానికి చెందిన ఈ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం ఉదయం దేవాలయం ప్రాంగణంలో హోమ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ దంపతులు, మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ దంపతులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. హోమం అనంతరం మాట్లాడుతూ అంజయ్య యాదవ్ గారు, "శ్రీ మహావిష్ణువు మరియు లక్ష్మీదేవిని ఆరాధించే ఈ హోమం ద్వారా శాంతి, ఐశ్వర్యం, కార్యసిద్ధి, కుటుంబ సౌఖ్యం లభిస్తాయి," అని అభిప్రాయపడ్డారు. లక్ష్మీదేవి అనుగ్రహంతో సంపద, శుభప్రదం, ఆత్మ సంతృప్తి సిద్ధిస్తుందని చెప్పారు.ఇక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో నిర్వహిస్తున్న జాతర ఉత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. రేపు జరిగే శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం విశేష ఆకర్షణగా నిలవనుంది.




# రాజీవ్‌యువ వికాసంలో జర్నలిస్టులకు ప్రాధాన్యం

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టీడబ్ల్యూజేఎఫ్ వినతిపై జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ స్పందనమంచి ఆలోచనని టీడబ్ల్యూజేఎఫ్ కు కలెక్టర్ అభినందనలుఅదనపు కలెక్టర్ శ్రీజాకు జాబితా ఇవ్వాల్సిందిగా సూచన రాజీవ్ యువ వికాసం పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ హామీ ఇచ్చారు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) ఖమ్మం జిల్లా కమిటీ ఐడీవోసీలో బుధవారం అందజేసిన వినతిపత్రంపై కలెక్టర్ స్పందించారు. మంచి సూచన చేశారంటూ టీడబ్ల్యూజేఎఫ్ నేతలను అభినందించారు. అప్లికేషన్ చేసుకుని జాబితాను జిల్లా అదనపు కలెక్టర్ శ్రీజాకు ఇస్తే ఆమె వాటిని పరిశీలించి అర్హులైన జర్నలిస్టులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకుంటారన్నారు. నిరుద్యోగులకు ఉద్దేశించిన పథకంలో జర్నలిస్టులకు ప్రాధాన్యత ఇవ్వటం సముచితమన్నారు. జర్నలిస్టులు పేద, మధ్యతరగతి వర్గాలకు చెందిన వారు కాబట్టి వారి ఆర్థిక స్థితిగతులను దృష్టిలో పెట్టుకుని మేలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని టీడబ్ల్యూజేఎఫ్ నేతలు కోరారు. టీడబ్ల్యూజేఎఫ్ సూచన మేరకు అల్పాదాయ వర్గాలకు చెందిన జర్నలిస్టులకు రాజీవ్ యువ వికాసంలో ప్రాధాన్యత ఇస్తామన్నారు. జర్నలిస్టులు దరఖాస్తు చేసుకొని, అప్లికేషన్ నంబర్ టీడబ్ల్యూజేఎఫ్ నేతలకు సమర్పిస్తే వారు ఆ వివరాలను అదనపు కలెక్టర్ కు అందజేస్తారన్నారు. రాజీవ్ యువ వికాసంలో ఎక్కువ మంది జర్నలిస్టులకు లబ్ధి చేకూర్చేలా చూస్తామన్నారు. కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించిన వారిలో టీడబ్ల్యూజేఎఫ్, ఖమ్మం జిల్లా కమిటీ కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి, నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్,నేతలు సయ్యద్ ఖదీర్, దువ్వా సాగర్, కూరాకుల గోపీ, ఆవుల శ్రీనివాస్, వేగినాటి మాధవ్, షేక్ జానీపాష, మధుశ్రీ, దేవేందర్, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, అర్షద్, గణేశ్, ఫయాజ్, జాకీర్, ఉపేందర్ తదితరులు ఉన్నారు.

# గ్యాస్. పెట్రోల్. డీజిల్. పై పెంచిన ధరలనువెంటనే తగ్గించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి గారు డిమాండ్
ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్




భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు మండల కమిటీ ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది కేంద్ర ప్రభుత్వం డీజిల్ పెట్రోల్ పై ధరలు గ్యాస్ పై పెంచిన 50 రూపాయలు వెంటనే తగ్గించాలని సిపిఎం మండల కార్యదర్శి గంగాదేవి సైదులు అధ్యక్షతన నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది పెంచిన ధరలను తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పెంచిన ఇంతకుముందు 860 రూపాయల నుండి 910 పెరగడం మూలంగా పేద మధ్య తరగతి ప్రజలపై తీరని భారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సర కాలం నుండి పెట్రోల్ డీజిల్ ధరలతో పాటు గ్యాస్ ధరలను ఇష్టానుసారము పెంచడం వల్ల ప్రజలపై మోయలేని భారము పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు ఇప్పటికే అనేక నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిన ధరలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలపై మోయలే నక్కపై తాటి పండు పడిన పందంగా ఉన్నది ధరల మీద ధరలు పెంచి తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రజలపై గ్యాస్ పెంచడం ఎంతవరకు సభ సబబు అని ప్రశ్నించడం జరిగినది కేంద్ర ప్రభుత్వం ఆయిల్ కంపెనీల లాభాల కోసం పేద ప్రజలపై పెనుబారం మోపుతుందని ఆరోపించారు పెంచిన గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలు తక్షణమే తగ్గించాలని కృష్ణారెడ్డి డిమాండ్ చేసినారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు రాగిరి కిష్టయ్య మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మండల కమిటీ సభ్యులు చీరిక సంజీవరెడ్డి బోయ యాదయ్య పొట్ట శీను పల్లె మధు కృష్ణ కొండే శ్రీశైలం ఆదిమూలం నందీశ్వర్ శాఖ కార్యదర్శిలు రత్నం శ్రీకాంత్‌నేరేడు మహేష్ బాలగోని బాలరాజు ఇటే బోయిన శేఖర్ గండని మహేష్ మానే సాలయ్య తదితరులు పాల్గొన్నారు ధరలను తగ్గించేంత వరకు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఘనంగా మట్టల ఆదివారం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

అచ్చంపేట పట్టణంలోని ఎంబి షాలెం చర్చి లో ఘనంగా మట్టల ఆదివారం వేడుకలు,ఏసుక్రీస్తు జెరూసలేమునకు ప్రవేశించినప్పుడు ప్రజలు తాటి కొమ్మలతో, ఇతర కొమ్మలతో నూతన వస్త్రాలతో స్వాగతం పలుకుతూ గాడిద మీద ఊరేగింపు జరుపుకొని వేడుకలు నిర్వహిస్తారు. మట్టల ఆదివారము ఈస్టర్ పండుగ ముందు ఆదివారం జరుపుకుంటారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్ పరంజ్యోతి, సంఘ చైర్మన్ జేమ్స్,కరుణాకర్, భాస్కర్,అబ్షలోమ్,సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

ప్రజా గొంతుక కుత్బుల్లాపూర్




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లోని భారీ ఎత్తున పాదయాత్ర జై బాపూ..జై భీమ్.. జై సంవిధాన్ అనే నినాదంతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరయ్యారు.వారితో పాటు మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్,టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతి రెడ్డి,మేడ్చల్ మల్కాజ్గిరి గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ..మహాత్మా గాంధీ వారసత్వాన్ని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ని అవమానపరచడం అంటే యావత్ మన దేశ ప్రజలను అవమానపరిచినట్లే అన్నారు.బిజెపి పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ ప్రజాసామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందన్నారు. బిజెపి అసమర్ధ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఉద్దేశంతో బస్తి నుండి బజారు వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. డివిజన్ స్థాయి మండల స్థాయి బూత్ స్థాయి పార్టీ నాయకులు, కార్యకర్తలు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు ఏనుగుల శ్రీనివాస్ రెడ్డి, ఆవుల జగదీష్ యాదవ్, ఏనుగుల శ్రీకాంత్ రెడ్డి, ఎన్ జ్యోతి,ఏనుగుల మధుసూదన్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, ఏలూరి సత్య (నాని), లింగాల గంగాధర్, మామిళ్ళపల్లి శ్రీనివాస్, కృష్ణమరాజు, వీరబాబు, నారాయణరెడ్డి, జక్కా మధుసూదన్ రెడ్డి, మల్లికార్జున్, దాసరి మహేష్ కుమార్, అంజాద్, పంగా శ్రీనివాసరావు, ఫణి, శ్రీనివాస్ రాజు (మీసాల రాజు), ప్రేమ్ కుమార్, కోటేశ్వరి,మౌలేశ్వరరావు, సత్తిరెడ్డి,సరళ లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, నరసింహారావు, గౌస్, పితాని శ్రీనివాసరావు, బాలకృష్ణ, శ్రీనివాస్ (ఆటో),కిషోర్, అమూర్తయ్య, అంజత్, రామకృష్ణ, ఈశ్వర్, శ్రీను, రాజు, దుర్గారావు, సురేష్, నాగభూషణం, సురేందర్ బాబు, రామానాయుడు, నాగన్న, ఆంజనేయులు, కనకరాజు, వీరేష్, లోకేష్, రాముడు, దామోదర్, రాజు, రమేష్, శివ, శ్రీనివాస్, సునీల్, రాంబాబు, బుజ్జి,సరితా రెడ్డి, రాణి, మార్తమ్మ, సత్యవతి, నవ్య, పార్వతమ్మ, ఎం సత్యవతి, ఎన్ సత్యవతి, ఉష, ధనలక్ష్మి, వరలక్ష్మి, సునీత, పుష్ప, లక్ష్మి, నాగమణి, చిన్ని, వీరబాబు, రఘు, బక్క హరి, మొరంపొడి శ్రీనివాస్,తలారి సాయి, బాలాజీ, శ్రీరామ్ రెడ్డి, సురేష్ యాదవ్,మల్లికార్జున్, ప్రవీణ్ (లడ్డు), డింపుల్, మేకల క్రాంతి, మహిపాల్, ఏ సురేష్, నర్సింగ్ రావు, దినేష్, గిరీష్, రాజు యాదవ్,నారాయణరెడ్డి, హరీష్, విజయ్, ప్రశాంత్ రెడ్డి, గూడూరు మురళి, మేడా శ్రీనివాసరావు, అల్లాడి మహేష్,సయ్యద్ రఫీ, చిరంజీవి, వెంకట్, సాంబశివరావు, వీరయ్య, దాసరి మహేష్, ఆంజనేయ వర్మ, దివాకర్ రెడ్డి, తులసీదాస్, రమేష్, గోలి శ్రీనివాస్, మురళీకృష్ణ, లోకనాథం, సత్యనారాయణ రెడ్డి, సురేందర్ యాదవ్, మహమూద్, పవన్, సుబ్బు, నవీన్, జి జిత్తు, మల్లికార్జున్,విష్ణు,శరత్, సాయిరాజ్,గిరిజా కుమారి, యశోద, శ్రీదేవి, కరుణ, సునీత, నగీన, లక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వీధి నాటకాలను ప్రోత్సహిస్తాం

నస్కల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం స్వామి వీధి నాటకానికి విరాళం అందించిన మారుతీ కిరణన్న కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మం స్వామి వీధి నాటకం ఆడుతున్నందున మూడవరోజు సందర్భంగా బీజేపీ పరిగి అసెంబ్లీ ఇంచార్జ్ మారుతీ కిరణ్ బూనేటి తాను అందుబాటులో లేని కారణంగా గ్రామ బిజెపి సీనియర్ నాయకుల ద్వారా వీధి నాటకానికి విరాళం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విధి నాటకాల ద్వారా మన ధర్మాన్ని మన సంస్కృతిని కళ్లకు కట్టే విధంగా అందరికీ తెలిసే విధంగా చూపడం శుభపరిణామం అన్నారు.ప్రత్యేకగా నిలిచిన పౌరాణిక నాటకాలను,అందరూ ఆదరించాలని, ఈ వీధి నాటకం నిర్వాహకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు వార్ల ఆంజనేయులు, నస్కల్ గ్రామ మాజీ సర్పంచ్ కాసుల శ్రీనివాస్,జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు వెంకటయ్య, బిజెపి సీనియర్ నాయకులు దశయ్య,మల్లేష్,బీజేవైఎం వికారాబాద్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ అనిల్ కుమార్ రజక, బిజెపి యువ నాయకులు హరి ముదిరాజ్,సాయి కిరణ్,శివ కుమార్,సుదర్శన్,నరసింహ, పాల్గొనడం జరిగింది.

# చౌటుప్పల్ కు చేరిన రైతు మహాసభలప్రచార జాత

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



అఖిల భారత కిసాన్ సభ (ఎఐకెఎస్) 30వ జాతీయ మహాసభల ప్రచార జాత చౌటుప్పల్ కు ఆదివారం చేరింది. రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పశ్య పద్మకు ఆ సంఘం నాయకులు మాధవరెడ్డి, శ్రీశైలం జెండాను అందజేశారు. ఈ సందర్భంగాపశ్య పద్మ, ప్రభు లింగం, దేవ భక్తున్ని సంధ్య, డిజి నరేంద్ర ప్రసాద్, నిమ్మల నరసింహ,విష్ణువర్ధన్ రెడ్డి స్వరూప, సుధాకర్ గౌడ్, సుభాన్ రెడ్డి నాయకత్వంలో జాతా హైదరాబాదు నుండి చౌటుప్పల్కు చేరుకుంది.ఎఐకేఎస్ 30వ జాతీయ మహాసభలు తమిళనాడు రాష్ట్రం నాగపట్టిణం లో ఏప్రిల్ 15, 16 ,17 తేదీలలో జరుగు ఉన్నాయని తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ నగరం నుండి నాగపట్నం వరకు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఎఐకేఎస్) ఆధ్వర్యంలో జాత నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ జాతర చౌటుప్పల్, మిర్యాలగూడ, దాచేపల్లి, ఏల్చూర్,సంతమాగలూరు, నెల్లూరు, తడ, ఆరంభాకం, చంగల్పట్టు, గుమ్మడిపూడి, కడలూరు, పాండిచ్చేరి, నాగపట్నం చేరుకుంటాం. గతంలోఎఐకేఎస్ 29 వ జాతీయ మహాసభలు హైదరాబాదు నగరంలో జరిగాయి.29 వ జాతీయ మహాసభల నుండి 30 వ మహాసభలు నిర్వహించుకుంటున్న సందర్భంగా ఎఐకేఎస్ జెండాను నాగపట్నం లో 30వ జాతీయ మహాసభలు అందజేస్తాం అని వివరించారు. బ్రిటిష్ వలస వాదులకు వ్యతిరేకంగా దేశ స్వాతంత్రోద్యమ సమయంలో 1936 ఏప్రిల్ 11 వ తారీకున అఖిల భారత కిసాన్ సభ స్థాపించబడింది.2025 ఏప్రిల్ 11 న 89 వ స్థాపన దినోత్సవాన్ని దేశవ్యాపితం గా ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది.దేశ స్వాతంత్య సాధనకు,భూమికోసం భుక్తి కోసం జీవనోపాధి కోసం మహత్తర రైతాంగ పోరాటాలను రైతాంగ సాయుధ పోరాటాలను నిర్వహించిన రైతుల కు అఖిల భారత కిసాన్ సభ నాయకత్వం వహించింది. తెలంగాణ సాయుధ పోరాటం,పశ్చిమబెంగాల్ లో తెభాగ రైతాంగ తిరుగుబాటు, కేరళలో పున్నప్ర రైతాంగ పోరాటం,మలబారు రైతాంగ పోరాటం,ఆయా రాష్ట్రాలలో రైతాంగ ఉద్యమాలు పోరాటాలలో అఖిల భారత కిసాన్ సభ అగ్రగామి పాత్ర నిర్వహించింది.రైతాంగ పోరాటాల ఫలితంగా పంటలకు మద్దతు ధరలు, భూసంస్కరణల చట్టం భూ హక్కులకు సంబంధిత అనేక చట్టాలను సాధించుకోవడంలో, సాగునీటి భారీ మధ్య తరహా ప్రాజెక్టుల సాధనలో ఎ.ఐ.కె.యస్ ప్రధాన భూమిక నిర్వహించింది అని రైతు సంఘం ప్రస్థానాన్ని వివరించారు. బిజెపి నేతృత్వం వహిస్తున్న ఎన్డీఏ పాలకులు ఇటీవల తీసుకువచ్చిన రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసేంతవరకు సంయుక్త కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో సాగిన రైతాంగ పోరాటానికి ఐక్య ఉద్యమంలో ఎఐకెయస్ చురుకైన పాత్ర నిర్వహించింది. 2013 భూ సేకరణ చట్టం కోసం ఆహార భద్రత చట్టం కోసం సాగిన నిరంతర ఉద్యమాలలో అగ్రగామి పాత్ర వహించింది. 2017 జూన్ 6న మాండ్ సార్- మధ్యప్రదేశ్ లో రైతులపై కాల్పులు జరిపి ఆరు మంది రైతులు మరణించిన సమయంలో పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా దేశభక్తి కంగా రైతుల ను ఐక్యంచేయడంలోపంటలకు మద్దతు ధరల గ్యారెంటీ చట్టం కోసం రుణమాఫీ చట్టం కోసం, వ్యవసాయానికి పెట్టుబడి సహాయం 6000 నుండి 18 వేలకు పెంచాలని, జాతీయ వ్యవసాయ మార్కెట్ విధానం ముసాయిదాను ఉపసంహరించుకోవాలని, పంటల బీమా పథకాన్ని రైతులకు అనుకూలంగా సవరించి అమలు చేయాలని తదితర ప్రధానమైన డిమాండ్ల పై అఖిల భారత కిసాన్ సభ పోరాడుతుంది. లఖీంపూర్ కేరి లో బిజెపి పాలకులు ప్రదర్శన నిర్వహిస్తున్న రైతులపై వాహనాలను ఎక్కించి తొక్కించి హత్య చేసిన దుస్సంఘటన వ్యతిరేకంగా దోషులను కఠినంగా శిక్షించాలని దేశ వ్యాపితంగా రైతులను సమీకరించి పోరాడింది.తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అఖిల భారత కిసాన్ సభకు అనుబంధ సంస్థ. జాతీయ పిలుపుల తో పాటు మన రాష్ట్రంలో నేటికీ రుణమాఫీ కానీ రైతులకు వెంటనే రుణమాఫీ చేయాలని, రైతు భరోసా సాగు చేసిన రైతులందరికీ ఇవ్వాలని, ప్రకృతి వైపరీత్యాలకు అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతాంగానికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర పాలకులపై ఒత్తిడి తీసుకురావడానికి ఉద్యమాలను పోరాటాలను కొనసాగిస్తున్నాం. దేశవ్యాప్తంగా రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కై అఖిల భారత కిసాన్ సభ 30 వ జాతీయ మహాసభల లో చర్చించి భవిష్యత్తు కార్య చల్లని రూపొందించుకోబోతున్నాం. ఈ మహాసభల విజయవంతం చేయాలని విస్తృత ప్రచారం చేస్తూ జాత 14వ తారీకు రాత్రికి నాగపట్నం చేరుకుంటుంది.చౌటుప్పల్లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చనగోని గాలయ్య, సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మున్సిపల్ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, రైతు సంఘం నాయకులు చిలువేరు అంజయ్య, ఎస్ ఏ రెహమాన్, టంగుటూరి రాములు, దాసరి అంజయ్య, బోయ మంకులు, గుండెబోయిన భాస్కర్, దాసరి యాదయ్య, బెదరకోట యాదయ్య, వనమాల దశరథ, ఉబ్బు దర్శన్. తదితరులు పాల్గొన్నారు.

# హమాలీలకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలి.

-సీఐటీయూడిమాండ్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక ):



అడ్డామీద పనిచేసే హామలీలకు ఇన్సురెన్స్ సౌకర్యం కల్పించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం జిల్లా కేంద్రంలోని స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో జరిగిన హమాలీ కార్మికుల జనరల్ బాడి సమావేశానికిముఖ్యఅతిథిగాహాజరయ్యారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజలకు అవసరమైన అన్ని రకాల వస్తు సేవలను సరఫరా చేస్తూ ప్రభుత్వానికి ప్రజలకు అందుబా టులో ఉన్న హమాలిలకు ప్రభుత్వమే ఇన్సురెన్స్ చట్టాన్ని తీసుకువచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు.పని ప్రదేశాలలో ప్రమాదవశాత్తు జరుగుతున్న నిరంతర సంఘటనల వల్ల కార్మికులు తాము సంపాదించిన ఆదాయాన్ని మొత్తం ఆసుపత్రులకు ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హమాలీ లకు భవన నిర్మాణ కార్మికుల తరహాలో ప్రత్యేక వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో 90% అసంఘటిత రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని వీరి ద్వారానే కేంద్రానికి 95 శాతానికి పైగా ఆదాయం వస్తున్నదని కానీ వీరి సంక్షేమానికి ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు.కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈశ్రమ్ కార్డు కేవలం గుర్తింపు కార్డులు జారీ చేయడానికి సరిపోయిందని కార్మికులకు దీని వల్ల ఎటువంటి లబ్ధి చేకూరడం లేదని విమర్శించారు. ఈశ్రమ్ లో నమోదు చేసుకున్న కార్మికులకు మరణించిన ప్రమాదాలు జరిగిన వారి ఖాతాలలో నగదు జమ కావడం లేదని అన్నారు. ప్రతి కార్మికుడికి పరిహారాలను వారి ఖాతాలలో వెంటనే జమ చేయాలని డిమాండ్ చేశారు.వ్యాపారస్తులు సైతం మానవత దృక్పథంతో వ్యవహ రించి ప్రమాదాలు జరిగిన సందర్భంలో కార్మికులను ఆదుకోవాలని కోరారు. హమాలీ కార్మికుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, ఇన్సూరెన్స్ చట్టం చేసి వారికి ప్రత్యేక అడ్డాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వ సంక్షేమ పథకాలలో హమాలీలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగన్న బాలకృష్ణ నాయకులు మజ్జిగ ఆంజనేయులు వెంకటేష్ నరేష్ కళ్యాణ్ పరశురాం రామకృష్ణ గజేంద్ర తిరుపతమ్మ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి ధన్యవాదాలు తెలిపిన ఎమ్మార్పీఎస్

ప్రజా గొంటుక న్యూస్/చౌటుప్పల్



చౌటుప్పల్ మార్కెట్ కమిటీ పదివిని మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన వ్యక్తికి కేటాయించినందుకు మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి చౌటుప్పల్ ఎమ్మార్పీఎస్ పక్షాన ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ధన్యవాదాలు తెలియజేసిన వారిలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ, మండల అధ్యక్షులు బొడ్డు శ్రవణ్ కుమార్ మాదిగ,ఉపాధ్యక్షులు చిమకండ్ల శ్రీనివాస్ మాదిగ, ప్రధాన కార్యదర్శి ఎర్ర గౌతం మాదిగ,మండల కోశాధికారి బొడ్డు గణేష్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులు ఎర్ర శంకర్ మాదిగ, ఎర్ర అర్జున్ తదితరులు ఉన్నారు

# పర్యావరణ ప్రేమికుడు వనజీవి రామయ్య కు ఘన నివాళి...

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



కుమ్మరల ముద్దుబిడ్డ ఖమ్మం జిల్లా గ్రామీణం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన దర్పపల్లి(వనవిజీ)రామయ్య , మృతితో గొప్ప పర్యావరణవేత్తను కోల్పోయామని జగిత్యాల జిల్లా కుమ్మర యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధరి సురేష్ రామయ్యకు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ వృక్షో రక్షత:రక్షిత అనే పర్యావరణ కోసం వనజీవి రామయ్య తాగ్యం అసామాన్యమైనదని , ఆయన జీవితంలో సుమారు కోటికి పైగా మొక్కలు నాటి తన ఇంటి పేర్తైన దర్పపల్లి తో కాకుండా వనజీవి గా పిలవబడుతూ హరిత హారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఎంతో కృషి చేశారు. కోటి మొక్కలకు పైగా నాటి వనజీవి రామయ్య ట్రీ మ్యాన్ ఆఫ్ ఇండియా గా పేరు గాంచారన్నారు. కేంద్ర ప్రభుత్వం సేవలను గుర్తించి 2017 లో పద్మశ్రీ అవార్డు ప్రధానం చేసిందన్నారు. అంతేకాకుండా 1995లో భారత ప్రభుత్వం నుండి వనసేవా అవార్డు,2005లో సెంటర్ ఫర్ మీడియా సర్వీసెస్ సంస్థ నుండి వనమిత్ర అవార్డు రామయ్య లభించిందన్నారు. వనజీవి రామయ్య సేవలను గుర్తించిన మహారాష్ట్ర ప్రభుత్వం 9వ తరగతి తెలుగు వాచకం లో, తెలంగాణ ప్రభుత్వం 6వ తరగతి సాంఘిక శాస్త్రం లో వనజీవి రామయ్య జీవితాన్ని పాఠ్య అంశం గా ప్రవేశపెట్టిందన్నారు. వనజీవి రామయ్య జయంతిని మరియు వర్ధంతిని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని సురేష్ కోరారు.

# ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలపైప్రభుత్వం స్పందించాలి

ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చండి
ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మండల కేంద్రంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేసిన ఫీల్డ్ అసిస్టెంట్లు. ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ గత 2006 సంవత్సరం నుండి 20 సంవత్సరాలుగా గ్రామపంచాయతీ పరిధిలో పంచాయతీ కార్యదర్శి అసిస్టెంట్లుగా నియామకమైన మేము అనగా ఫీల్డ్ అసిస్టెంట్లము గ్రామంలోని ఉపాధి కూలీలకు నిత్యం అందుబాటులో ఉంటూ కేవలం ఉపాధి హామీ పనులను కాకుండా ప్రభుత్వం చేపడుతున్న అన్ని రకాల సంక్షేమ కార్యక్రమాల అమలులో మా వంతుగా బాధ్యతాయుతంగా పనిచేస్తున్నామని అన్నారు. గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్న మమ్మలను మా సేవలను గత ప్రభుత్వాలు గుర్తించకపోవడం చాలా బాధాకరం ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం గత 2023 ఎన్నికల మేనిఫెస్టోలు ఫీల్డ్ అసిస్టెంట్లకు పే స్కేల్ వర్తింప చేస్తూ వేతనాలు పెంచి మాకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. కావున ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేరుస్తూ మా న్యాయమైన సమస్యలను పరిష్కరించడం తోపాటు గత మూడు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలు వెంటనే ఇప్పించగలరని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని కోరారు. అదేవిధంగా ఉపాధి హామీ హక్కుదారులైన కూలీలకు రోజువారి వేతనం 400 రూపాయలకు పెంచుతూ ఒక ఆర్థిక సంవత్సరంలో 150 రోజుల పని దినాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలు ఇచ్చిన హామీ మేరకు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ పే స్కేల్ వర్తింపచేయాలని జనవరి మాసం నుండి 3 నెలలుగా పెండింగ్లో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్ జీతాలను తక్షణమే చెల్లించాలనిఉపాధి హామీతో పని చేయుచున్న మిగతా అన్ని స్థాయిల ఉద్యోగుల మాదిరిగానే మా ఫీల్డ్ అసిస్టెంట్లను కూడా ఎఫ్టీఈలుగా కన్వర్ట్ చేసి కనీస వేతనం 25 వేల రూపాయలు ఇవ్వాలిఫీల్డ్ అసిస్టెంట్లకు హెల్త్ కార్డులు ఇచ్చి విధి నిర్వహణలో మరణించిన ఫీల్డ్ అసిస్టెంట్ల కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలి479 సర్కులర్ రద్దుచేసి లిస్ట్ మూడు కింద తొలగించిన ఫీల్డ్ అసిస్టెంట్లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని మా ఈ న్యాయమైన డిమాండ్ మానవతా దృక్పథంతో పరిష్కరించి మాకు మా కుటుంబాలకు న్యాయం చేయగలరని ఎమ్మెల్యే కు విన్నవించుకున్నారు. ఈ యొక్క కార్యక్రమంలో చౌటుప్పల్ మండల ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు ఉప్పరి నరసింహ,ఉపాధ్యక్షురాలు ఆర్ వాణి ,ప్రధాన కార్యదర్శి కుంటి పారిజాత నారాయణపురం మండలం ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం అధ్యక్షులు రవి ,సిహెచ్ జ్యోతి పుష్ప పి వనజాత వరలక్ష్మి ఎస్ యాదయ్య బి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిఆధ్వర్యంలోగావ్చలో బస్తీచలో

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు గావ్ చలో బస్తీ చలో చౌటుప్పల మున్సిపాలిటీ లోని 2వ వార్డు మరియు 3వ వార్డులలో, 26వ మరియు 27వ బూత్ అధ్యక్షులు బాతరాజు ప్రవీణ్ ,ఇటుకల దామోదర్ రెడ్డి,ఆధ్వర్యంలో జరిగినది. గావ్ చలో బస్తీ చలో అభియాన్ ప్రోగ్రాం లో స్థానిక వార్డులలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి దగ్గర స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరియు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల లింగోజిగూడెంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించి, అదేవిధంగా అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించడం జరిగింది. అదేవిధంగా రేషన్ దుకాణాలలో కేంద్రం దేశవ్యాప్తంగా ఉచితబియ్యం పంపిణీ చేయడం వలన బడుగు, బలహీన, దళిత ,గిరిజన ,మైనార్టీ ,పేదలు లబ్ధి పొందుతున్నారని అన్నారు. ఈ పదేళ్ల మోడీ పాలన వలన సంక్షేమ పథకాలన్నీ గ్రామంలోని ప్రజలకు తెలియజేశారు. యొక్క కార్యక్రమంలో 2వ వార్డు ఇన్చార్జి చౌటుప్పల మున్సిపాలిటీ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పన యాదవ్, 3వ వార్డు ఇన్చార్జి శ్రీమతి రామనగోని దీపిక యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీ రమణ గోని శంకరయ్య పట్టణ ప్రధాన కార్యదర్శి శ్రీ కడారి ఐలయ్య యాదవ్, మాజీ ఉపసర్పంచ్ పిల్ల బుచ్చయ్య,బిజెపి జిల్లా నాయకులు ఎడ్ల మహేశ్వర్ రెడ్డి, సీనియర్ నాయకులు పల్లె వెంకట్ రెడ్డి ,కిసాన్ మోర్చా పట్టణ శాఖ మాజీ అధ్యక్షులు శ్రీ బండారు మహేందర్ రెడ్డి,పర్నే అంజిరెడ్డి,ఉదరి రంగయ్య, ఎర్ర నరసింహ,పోలపల్లి భాస్కర్, బోసి కృష్ణ,గుండెపల్లి వెంకట్ రెడ్డి,పర్నే రవీందర్ రెడ్డి, బత్తిని దాస్ బొడ్డు మల్లేశం, పోలపల్లి ధనరాజ్ ,పిల్ల యాదయ్య ,ఉదరి శారద, బాతరాజు శంకరయ్య,బాతరాజు లింగస్వామి, పిల్ల బలరాములు,బాతరాజు గణేష్, శివశంకర్, బిజెపి కార్యకర్తలు మిత్రులు పాల్గొన్నారు.

# పెద్దమ్మ తల్లి సేవలో సబితమ్మ

భక్తుల మధ్య ఘనంగా జరిగిన విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన కందుకూరు మండలం సార్ల రావులపల్లిలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ స్వయంభు పెద్దమ్మ తల్లి ఆలయం వద్ద ఈ రోజు ధ్వజస్తంభ శిఖర నూతన స్థిర విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న బిమహేశ్వరం ఎమ్మెల్యే, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బి ప్రత్యేక పూజలు నిర్వహించి తల్లి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను సందర్శించిన ఆమె, ఆలయ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు తాను పూనుకొంటానని పేర్కొన్నారు. "ఇది మా ప్రజల విశ్వాసానికి నిలయమైన దేవస్థానం. ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులకు మా పూర్తి మద్దతు ఉంటుంది," అని ఆమె తెలిపారు. ఈ మహోత్సవానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై తల్లి దర్శనంతో ఆధ్యాత్మికానందాన్ని పొందారు. పూజారులు వేద మంత్రోచ్చారణలతో శోభాయమానంగా ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. శోభాయాత్ర, అన్నదాన కార్యక్రమాలు భక్తుల హృదయాలను గెలుచుకున్నాయి. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలానికి సంబంధించిన తదితర నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో... ప్రజలు అసంతృప్తితో ఉన్నారు మాజీ మంత్రి

పార్టీలో చేరిన పలువురికి కండువాలు కప్పి ఆహ్వానించిన సబితా ఇంద్రారెడ్డి . ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం పెద్దమ్మ తాండ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో కాట్రవత్.రాములు నాయక్,హరిచంద్ నాయక్,లక్ష్మన్ నాయక్,శ్రీను నాయక్,లింగం నాయక్,దేవేందర్ నాయక్,శంకర్ నాయక్ తదితరులు బీఆర్ఎస్ పార్టీలో చేరిన కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రాములు నాయక్ మాట్లాడుతూ :- ఈ కాంగ్రెస్ ప్రభుత్వ 14 నెలల పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని, మేము ?ప్రజలు? కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికి గత ?కేసీఆర్? ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రం సస్యశ్యామలంగా ఉన్నామన్నారు,కేసీఆర్ పార్టీలకు అతీతంగా పని చేశారని కొనియాడుతూ కాంగ్రెస్ పార్టీని బొందపెట్టడం మళ్ళీ కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం తధ్యమని అంటూ,అదే దృఢ సంకల్పంతో బీఆర్ఎస్ పార్టీలోకి వస్తున్నామని రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ కాళీ కావడం ఖాయమని.కేసీఆర్ జిందాబాద్, సబితమ్మ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు.





# అంబేద్కర్ విగ్రహం ముందు బెల్ట్ షాపు ను వెంటనే తొలగించాలి

మేడపల్లి రాంపూర్ జంట గ్రామాల అంబేద్కర్ యువజన సంఘం
ప్రజా గొంతుక న్యూస్ నల్లబెల్లి



మేడిపల్లి రాంపూర్ జంట గ్రామాలకు చెందిన అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు ఆధ్వర్యంలో అంబేద్కర్ శిల్ప విగ్రహాన్ని 15 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశాము అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో మోటి నాగరాజు అనే వ్యక్తి సంవత్సరాలు చికెన్ సెంటర్ కిరణం షాపు నడుపుతున్నాడు అంతేకాకుండా గత సంవత్సరం కాలం నుండి మద్యం షాప్ కూడా అమ్ముతున్నాడు దానితో వారి షాపుల్లో మందు కొనుగోలు చేసిన మద్యం ప్రియులు అంబేద్కర్ విగ్రహం వద్దనే కూర్చొని తాగుతున్నారు అందుకు కోరడమైన మద్యం అమ్మకాలు చేపడుతున్న సదరు వ్యక్తికి పలుమార్లు మద్యం అమ్మ వద్దు అని చెప్పిన వినడం లేదు నిబంధనలకు విరుద్ధంగా మద్యం షాపు నిర్వహిస్తున్న షాప్ ను వెంటనే తొలగించాలని అంబేద్కర్ యువజన సంఘం రాంపూర్ మేడిపల్లి జంట గ్రామాల కార్యవర్గ సభ్యులు మామిడిపల్లి సంపత్ మంద నరసయ్య మంద చింటూ మంద రాజు రత్నం గ్రామాలలో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# అమ్మవారి కళ్యాణ మాస వేడుకలో.పారిజాత నరసింహారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని మహేశ్వరం మండలం సుభాన్ పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కుమార్ యాదవ్ ఇంట్లో జరిగిన అమ్మవారి కళ్యాణం కార్యక్రమంలో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి

# కొలనులో వేసవికి సేదతీరుతున్న చిన్నారులు.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, ఏప్రిల్ 13:





మెదక్ జిల్లా.శివంపేట మండల%శీ% లోని తిమ్మాపూర్ గ్రామంలో ప్రస్తుతం ఎండాకాలంలో రోజురోజుకు పెరుగుతున్న వేసవి తాపాన్ని తట్టుకోలేక చిన్నారులు స్విమ్మింగ్ పూల్ లో సేద తీరుతున్నారు. ప్రతిరోజు 50 నుంచి 100 మంది చిన్నారులు సేద తీరడం కోసం వస్తున్నారని స్విమ్మింగ్ పూల్ నిర్వాహకులు చెప్తున్నారు. నీటిని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రత్యేక ఫిల్టర్లను ఉపయోగించి ప్రతిరోజు నీటిని శు భ్రంగా ఉంచుతున్నామని నిర్వాహకులు తెలియజేశారు.

# జోరుగా అబార్షన్ల దందా.. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఆసుపత్రి నిర్వాకం

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ బ్యూరో :-







సూర్యాపేటలో అబార్షన్ల దందా జోరుగా నడుస్తోంది. పుట్టబోయేది ఆడ శిశువు అని తెలిస్తే చాలు అడ్డమైన సాకులు చూపి ఆదిలోనే అంతం చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు అక్రమ దందాలకు అడ్డాలుగా మారిపోయాయి. ఆడపిల్లలు వద్దు అనుకునే వారికి అక్రమంగా అబార్షన్లు చేస్తూ వేలల్లో దండుకుంటున్నారు. అబార్షన్లు చేయడం చట్టరిత్యా నేరం అని తెలిసినా కూడా పలు సాకులు చూపి, నెలలు కూడా నిండని శిశువులను భూమి మీద పడకుండానే ప్రాణాలు గాలిలో కలిపేస్తున్నారు. ఇలాంటి దారుణాలకు పాల్పడుతున్న ఓ ప్రైవేట్ ఆసుపత్రి వైద్యుడి నిర్వాకం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ప్రైవేట్ ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ డాక్టర్ నెలలు నిండని మహిళకు స్కానింగులు చేయడమే కాక.. ఆడపిల్ల అని తెలిస్తే అక్రమంగా అబార్షన్లు కూడా చేస్తున్నాడని తెలిసింది. ఇటీవలే నెలలు నిండని ఓ మహిళ ఆ ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్లగా స్కానింగ్ చేసి, ఆడపిల్ల పుడుతుందని చెప్పాడు. అంతేగాక ఆమెకు అబార్షన్ చేసేందుకు సైతం సిద్ధమయ్యాడు. దీని కోసం శిశువు అవయవాలు సరిగ్గా లేవని సాకు చూపించాడు. మహిళకు అబార్షన్ చేసేందుకు ఆ ప్రైవేట్ ఆసుపత్రి యాజమాన్యం రూ. 40 వేలు ఒప్పందం చేసుకొని, అడ్వాన్స్ గా రూ. 10 వేలు కూడా తీసుకున్నారు. ఆసుపత్రి యాజమాన్యం ఫీజు రూపంలో చెల్లించిన మొత్తానికి రిసిప్ట్ ఇవ్వకుండా ఓ పేపర్ పై రాసివ్వడం గమనార్హం. విషయం కాస్త వెలుగులోకి రావడంతో రసీదు విషయమై ఆసుపత్రి యాజమాన్యాన్ని ప్రశ్నించగా.. బుకాయించే ప్రయత్నం చేశారు. అంతేగాక దీనిపై డాక్టర్.. అబార్షన్ చేసేందుకు అనుమతి కోసం ఎదురు చూస్తున్నామని వాదిస్తున్నారు. దీంతో ఆసుపత్రి యాజమాన్యంతో పాటు అక్రమ అబార్షన్లు చేస్తున్న డాక్టర్ పై చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

# పేదోడి ఇంట్లో.... సన్న బియ్యం భోజనం

బల్గూరి విజయ మా ఇంట్లో చల్లా నరసింహారెడ్డి, పారిజాత నరసింహారెడ్డి భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ లోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వం అందిస్తున్న సన్న బియ్యం లబ్ధిదారులు మల్లాపూర్ గ్రామవాసి బల్గూరి విజయమ్మ ఇంట్లో టీయూఎఫ్ఐడిసి చైర్మన్, డీసీసీ అధ్యక్షుడు చల్లా నరసింహ రెడ్డి మరియు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి భోజనం చేసి కుటుంబ సభ్యుల నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ మాట్లాడుతూ పేదలు సైతం సన్న బియ్యం తినాలనే సంకల్పంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు అందిస్తున్న సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రజలు హర్షిస్తున్నారని అన్నారు. గతంలో తీసుకున్న బియ్యం తినడానికి వీలుకాకపోవడం తో వాటిని వినియోగించుకోలేక పోయారని ఇప్పుడు పేద కుటుంబాలు స్వయంగా తింటున్నారని అన్నారు. వీటితో పాటు రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిత్యావసర వస్తువులు కూడా రేషన్ ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు, నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల రాజేందర్ రెడ్డి, మాజీ డైరెక్టర్ బొర్రా జగన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, నేనవత్ బాలు నాయక్, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రవి కాంత్ రెడ్డి, సాయి ముదిరాజ్, టేకుల సుధాకర్ రెడ్డి, రంజిత్, ప్రవీణ్, గిరి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థి దశ నుంచే సామాజిక సేవ

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనీయం కళాశాల ప్రిన్సిపాల్ పరంగి రవి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

విద్యార్థి దశ నుంచే విద్యార్థులలో సామాజిక స్పృహః కల్పించాలన్నదే ఎన్ఎస్ఎస్ లక్ష్యమని ప్రత్యేక అధికారి పరంగి రవి అన్నారు. గురువారం కొండనాగుల ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఏడు రోజుల ఎన్ఎస్ఎస్ శిబిరం రాంనగర్, సీతారాంపురం గ్రామంలో ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా నోడల్ కళాశాల ప్రిన్సిపాల్ యం,అంజయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత కార్యక్రమాలు చేపట్టడంతో పాటు మూడవ నమ్మకాలు,బాల్య వివా హాలు,పిచ్చి మొక్కల తొలగింపు,డ్రాప్స్ వంటి వాటిపై ప్రజల్లో అవగాహన కల్పించిన ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు అభినందనియమని ఆయన అన్నారు. ఎన్ఎస్ఎస్ శిబిరం ద్వారా క్షేత్రస్థాయి పర్యటనలతో విద్యార్థులకు అనేక విషయాలపై అవగాహన ఏర్పడుతుందన్నారు. శిబిరంలో సమూహ జీవనం, ఒకరికొకరు సాయం చేయడం కోసం అవసరమైన సామర్థ్యాన్ని అత్యవసర పరిస్థితులు, ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొనే సామర్థ్యాలను విద్యార్థి దశ నుంచే అలవర్చుకోవాలన్నారు. 'నా కోసం కాదు మీకోసం' మనమంతా సమాజం కోసం అన్నే ఎన్ఎస్ఎస్ మోటోను ప్రతీ విద్యార్థి కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం డాక్టర్ ఆర్ వెంకటయ్య,పంచాయతీ కార్యదర్శి జ్యోతి,ఏఈఓ శిరీష,ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్ వెంకటయ్య, డాక్టర్ కృష్ణ గోపాల్, గోపాల్,గాయత్రి,కళాశాల అధ్యాపక బృందం,విద్యార్థులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఎవ్వరి జేబులు నింపడానికి ఈ గ్రీన్ ఫీల్డ్ 300 ఫీట్ల రోడ్డు

వరంగల్ లో జరిగే రాజా తోత్సవ సభ విజయవంతం చేయండి మాజీ మంత్రి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో మాజీ మంత్రివ మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి మరియు కల్వకుర్తి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ ఈరోజు కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో ఈనెల 27వ తేదీన వరంగల్ లో నిర్వహించే రజతోత్సవ సభకు సంబంధించి దిశా నిర్దేశం చేశారు.. వరంగల్లులో నిర్వహించే రజతోత్సవ సభ విజయవంతం చేసే విధంగా రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని సబితా ఇంద్రారెడ్డి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మంచిరెడ్డి కృష్ణారెడ్డి గారు పిలుపునిచ్చారు..ఫోర్త్ సిటీకి ఒక వైపు సాగర హైవే మరో వైపు శ్రీశైలం హైవేతో పాటు మరెన్నో కనెక్టివిటీ రోడ్లు ఉండగా ఎవ్వరి జేబులు నింపడానికి ఈ గ్రీన్ ఫీల్డ్ 300 ఫీట్ల రోడ్డు తీయాలనుకుంటున్నారని, ప్రభుత్వం ఫోర్త్ సిటీ కొరకై గ్రీన్ ఫీల్డ్ రోడ్డు తీస్తామనే నెపముతో రైతుల భూములు లాక్కొనే కార్యక్రమాన్ని విరమించుకోవాలని లేని యెడల రాబోయే రోజుల్లో రైతుల భూముల సంరక్షణ కొరకై ఉద్యమాన్ని నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించిన సబితా ఇంద్రారెడ్డి .అలాగే మాజీ శాసనసభ్యులు జైపాల్ యాదవ్ మాట్లాడుతూ :- ట్రిబుల్ ఆర్ కు సంబంధించిన ఎనుముల అన్నదమ్ములు అక్రమ భూదందాలకు పాల్పడుతూ వారికి అనుగుణంగా అలైన్మెంట్ మార్చుకోవడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం బీఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా తదితరులు పాల్గొన్నారు



# శ్రీ వెంకటేశ్వరస్వామి ప్రతిష్ఠాపనలో ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

లేమూరు గ్రామంలో భక్తిశ్రద్ధలతో దేవాలయ ప్రారంభోత్సవం

ప్రజాగొంతుక ప్రతినిధి, మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలోని లేమూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయం ప్రారంభోత్సవం అత్యంత వైభవంగా జరగింది. ఈ పుణ్య కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, "సనాతన ధర్మానికి ఆలయాలు కేంద్ర బిందువులు. ఈ దేవస్థానం మన గ్రామ అభివృద్ధికి ఆధ్యాత్మిక శక్తిని అందిస్తుంది. భవిష్యత్తులో ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం తరపున పూర్తి మద్దతు అందిస్తాను," అని హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ ప్రజలతో మమేకమై ఆలయ నిర్మాణానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన ప్రతిష్ఠాపన కార్యక్రమం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు మహిళా నాయకురాళ్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# అపర భద్రాద్రి లో నేడే పెద్ద రథోత్సవం....

భారీగా హాజరుకానున్న భక్తులు..... ఏర్పాట్లను పరిశీలించిన ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు...

ప్రజా గొంతుక న్యూస్ ( జమ్మికుంట) ప్రతినిధి రాజు యాదవ్



అపర భద్రాద్రి ఇల్లంతకుంటలో లో ఆదివారం రాత్రి 11గంటలకు చంద్ర రథోత్సవం (పెద్ద రథం) పైకి స్వామివారిని తీసుకొని వచ్చి సోమవారం సాయంత్రం సుమారు 4 గంటలకు ఊరేగింపు కార్యక్రమాన్ని ఆలయ కమిటీ భక్తుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఆలయంలో ఆలయ అర్చకులు ఆధ్వర్యంలో నిర్వహిస్తారని భక్తులందరూ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు.స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగిన కార్యక్రమాల్లో భాగంగా నేడు స్వామివారిని చంద్ర రథం పైకి తీసుకొని వచ్చి ఆలయ పుర వీధుల గుండా స్వామివారి ఉత్సవ విగ్రహాలను ఊరేగింపు చేయడం ఆనవాయితీగా వస్తుంది. నేడు జరగబోయే ఈ పెద్ద రతోత్సవం కార్యక్రమానికి సుమారు 50 వేల మంది వరకు భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ చైర్మన్ ఇంగిలే రామారావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు క్యూలైన్ మార్గాన్ని, చలువ పందిర్లు, వైట్ టెంట్ పాండా లు, తాగునీటి ఏర్పాట్లను పరిశీలించారు. నేడు జరగబోయే పెద్ద రథం కార్యక్రమానికి భారీ సంఖ్యలో భక్తులు హాజరవుతారని వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లను చేశామని భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రశాంతంగా తమ గమ్యస్థానాలకు చేరుకునే విధంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. స్వామి వారి కళ్యాణం తర్వాత జరిగే పెద్ద ఉత్సవం రథోత్సవము అని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో ధర్మ కర్తలు పరమేష్, చిరంజీవి, రామ్ రెడ్డి, రాజేందర్,నారాయణ రెడ్డి,నాగరాజు, రాజు, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ

ప్రజా గొంతుక న్యూస్ న్యూస్/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాత రావు మనుమరాలు పుట్టినరోజు సందర్భంగా కార్మికులకు బట్టల పంపిణీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు కుమారుడు దొడ్డి హరిసాయి సింధు కుమార్తె తన మనుమరాలు అన్విత పుట్టిన రోజు సందర్భంగా చర్ల గ్రామ పంచాయతీ 16 మంది కార్మికులకు బట్టల పంపిణీ మహిళా కార్మికులకు చీరలు మగవారికి ప్యాంటు షర్టు భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్.మానె రామకృష్ణ.చేతుల మీదుగా చర్ల బిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముందుగా వారి మనవరాలు అన్విత కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు పేదల కష్టాలు తెలిసిన మనిషి కనుక ఆయన మనవరాలు పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం కార్మికులకు బట్టలు పళ్ళు స్వీట్లు పంపిణీ చేసి వారి సేవలను గుర్తించి నందుకు అభినందనలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల కో కన్వీనర్ అయినవోలు పవన్ బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు.పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ అజీజ్.సీతాపతి. సూర్యనారాయణ రాజు.అంకాల శ్రీనివాస్.ప్రమోద్ కుమార్.పంజా రాజు. తోట మల్ల రవి.తడికల బుల్లబ్బాయి. సృజన.కుక్కడపు సాయి.తదితరులు పాల్గొన్నారు.

# మధిర పట్టణం, మండలంలో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సీఎం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు





128 కోట్లతో మధిర పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం.....డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మధిర మండలంలో 12 కోట్ల 75 లక్షలతో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన మధిర పట్టణం మండలంలో పర్యటించి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన డిప్యూటీ సి.ఎం.128 కోట్లతో పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మిస్తున్నామని మధిర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర మండలంలో పర్యటించి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు.మధిరలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి. నిధులు 128 కోట్ల అంచనా వ్యయంతో మధిర మున్సిపాలిటీ అండర్ గ్రౌండ్ డ్రైనేజీకి నిర్మాణ పనులకు వంగవీడు గ్రామంలో వంగవీడు నుండి నక్కలగరుబు వరకు 5 కోట్ల 25 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు కృష్ణాపురం గ్రామంలో కృష్ణాపురం నుండి భవాన్లపురం వరకు 3 కోట్లతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు ఆత్కూరు గ్రామంలో ఆత్కూరు ఆర్ అండ్ బి రోడ్డు నుండి ముస్లిం కాలని వయా పిల్లిగుట్ట వరకు 4 కోట్ల 50 లక్షలతో చేపట్టిన బి.టి.రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటీ సి.ఎం. శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మధిర పట్టణంలో ప్రజలకు మెరుగైన మౌళిక వసతులకు కల్పనకు ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ ప్రాజెక్టు నిర్మాణాన్ని 128 కోట్లతో చేపట్టామని వీటికి తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా నిధులు సమ కురుస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ లో భాగంగా 99.56 కిలో మీటర్ల మేర సీవరేజ్ పైప్ లైన్, 6 వేల 638 గృహాలకు కనెక్షన్, 4 సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను నిర్మిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు. పాత డంపింగ్ యార్డ్ వద్ద రాయ పట్నం రోడ్డులో 5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి, మడుపల్లిలో 0.9 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి మధిర లేక్ వద్ద అంబర్ పేటలో 0.4 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి ఇల్లందులపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్ వద్ద 0.5 ఎం.ఎల్.డీ ఎస్.టి.పి నిర్మించడం జరుగుతుందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. మధిర పట్టణంలో మేజర్ స్టార్మ్ వాటర్ డ్రైన్ ఆర్.సి.సి రిటైనింగ్ వాల్ ఓ.సి. ఈ.ఎం.ఎస్ పరికరాల అమరిక పూర్తి చేస్తామని, ఈ పనులను రెండు సంవత్సరాల సమయంలో పూర్తి చేయడం జరుగుతుందని పనులు పూర్తి చేసిన తర్వాత నిర్మాణ సంస్థ 5 సంవత్సరాల పాటు నిర్వహణ చేయాల్సి ఉంటుందని మధిర పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు నాణ్యతతో చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి సంబంధిత అధికారులను ఆదేశించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నిర్మాణ పనులను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, నాణ్యత ప్రమాణాలకు ఎక్కడ రాజీ లేకుండా చూడాలని అన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం వల్ల పట్టణ వాసుల ఆరోగ్యం మెరుగుపడుతుందని, సీజనల్ వ్యాధుల వ్యాప్తి తగ్గిపోతుందని, పట్టణంలో పారిశుధ్యం గ్రీనరీ పెరిగేందుకు దోహదం అవుతుందని అన్నారు.మధిర పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేలా అవసరమైన అభివృద్ధి పనులు చేపట్టామని అన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలకు మౌళిక సదుపాయాలు కల్పిస్తున్నామని మధిర మండలంలో వివిధ గ్రామాలలో 12 కోట్ల 75 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని వీటిని సైతం త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,అదనపు కలెక్టర్ శ్రీజాఆర్డీఓ నరసింహా రావు మునిసిపల్ కమీషనర్ సంపత్ మధిర తహసీల్దార్ రాంబాబు ఎంపీడీఓ. ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం

50 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 13)సూర్యాపేట :

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆదివారం ఘనంగా పూర్వ విద్యార్థుల స్వర్ణోత్సవ సమ్మేళనం నిర్వహించారు. సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 1973-75 విద్యా సంవత్సరం లో ఇంటర్మీడియట్ బైపిసి కి చెందిన పూర్వ విద్యార్థులు 50 ఏళ్ల తర్వాత కలుసుకొని తమ చిన్న నాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. జూనియర్ కళాశాల 50 ఏళ్ల క్రితం చదువుకున్న రోజులను గుర్తు చేసుకొని సరదాగా గడిపారు. ఒకరినొకరు తమ బాగోగులు తెలుసుకొని ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమా నికి హాజరైన పూర్వ విద్యార్థి, సాక్షి ఎడిటోరియల్ డైరెక్టర్ వర్ధెల్లి మురళి మాట్లాడుతూ 50 ఏళ్ల క్రితం చదువుకున్న తాము ఈ వయసులో కలుకోవడం పునరుత్తేజాన్ని ఇచ్చిందన్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు శంకర్, శ్యాంసుందర్, అశోక్, రాజేంద్రప్రసాద్, నరేందర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, రంగారెడ్డి, అశ్విని కుమార్, నరసింహారావు, డాక్టర్ రామచంద్రరావు, జగన్, పృథ్వి రంజన్ రెడ్డి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ పరిరక్షణ, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతర కృషి.

టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య.
ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 13)సూర్యాపేట




తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్య రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయుల సంక్షేమం కోసం టీఎస్ యుటిఎఫ్ నిరంతరం కృషి చేస్తుందని టీఎస్ యుటిఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు నన్నే బోయిన సోమయ్య తెలిపారు. ఆదివారం టీఎస్ యుటిఎఫ్ 12వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సంఘ కార్యాలయంలో ఆదివారం టీఎస్ యుటిఎఫ్ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం దశాబ్ద కాలంగా టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయుల సంక్షేమం కోసం, ప్రభుత్వ పాఠశాలల లో మౌలిక వసతుల కల్పన కోసం నాణ్యమైన, సమానమైన విద్య కోసం నిరంతరం కృషి చేసిందని తెలిపారు .దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న ఉపాధ్యాయ పదోన్నతు లను, బదిలీలను కల్పించడంలో నిరంతరం రాష్ట్ర ప్రభుత్వనికి ప్రాతి నిధ్యాలు, పోరాటాలు చేయడంలో కృషి చేసిందని తెలిపారు. రాబోయే కాలంలో నూతన పిఆర్సి సాధించడం లోనూ ఉద్యోగ ,ఉపాధ్యాయులకు పెండింగ్లో ఉన్న డి ఏ లను, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్ ,సరెండర్ లీవ్, పెన్షనర్స్ బకాయిలు,మెడికల్ బిల్లుల బకాయిలను ఇప్పించుట లో కృషి చేస్తుందని తెలిపారు .ఈ కార్యక్రమంలో టి ఎస్ యు టి ఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ కన్వీనర్ జే యాకయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కే అరుణ భారతి, జిల్లా కోశాధికారి జి వెంకటయ్య, జిల్లా కార్యదర్శిలు ధరావతు లాలు, డి శ్రీనివాసచారి, రాంపల్లి శ్రీను, చింత రెడ్డి వీరారెడ్డి, బండి పాపిరెడ్డి ,పులిచింతల కరుణకర్ రెడ్డి, ఏలే సీనయ్య, ఎం దయాకర్ , బి రామ్ జి,మేక వంశీ , ఎడ్ల గోపయ్య, కరుణాకర్ ,కడారి రాఘవులు ,ఎన్ సైదాతదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ చలో అభియాన్ యాత్ర

బొంరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర స్వచ్ఛ భారత్.
రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు
కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):







వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బొంరెడ్డి పల్లి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం దగ్గర రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు బీజేప ముఖ్య నాయకులతో కలిసి గావ్ చలో అభియాన్ యాత్రలో భాగంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర నాయకుల ఆదేశాల మేరకు ఆ గ్రామాల పార్టీ ముఖ్య నాయకులతో గావ్ చలో అభియాన్ యాత్రలో భాగంగా హరిజన వాడలోభోజనం చేశారు. అదేవిధంగా నరేంద్ర మోదీ యొక్క సంక్షేమ పథకాలను గ్రామాలలో ప్రజకు తెలియజేసి, డా.బి.ఆర్.అంబేద్కర్ యొక్క ప్రాముఖ్యతను వివరించినారు.ఈ కార్యక్రమంలో టెలికం అధ్వైజర్ కమిటీ మెంబర్ వెంకటయ్య గౌడ్, దిశా కమిటీ మెంబర్ జానకిరామ్ చౌహన్,కాటన్ పల్లి అంజిలయ్య, హన్మంత్,పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోళ్లపడకల్ లో భక్తిశ్రద్ధలతోవిగ్రహాపున:ప్రతిష్ట

కోళ్లపడకల్ గ్రామంలో వైభవంగా శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి పునఃప్రతిష్ట మహోత్సవం.
ప్రజాగొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)



రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దేవాలయం లో విగ్రహ పునఃప్రతిష్ట మహోత్సవం ఆద్యంతం భక్తిశ్రద్ధలతో, శాస్త్రోక్తంగా, వైభవోపేతంగా నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో భాగంగా పవిత్ర హోమాలు, యజ్ఞాలు, మరియు పునఃప్రతిష్ట పూజలు ప్రముఖ పండితుడు రాజు శర్మ నాయకత్వంలో నిర్వహించబడ్డాయి.ముందుగా ఆలయంలో గోవు పూజ కార్యక్రమం జరిపారు,ఇది గ్రామీణ సాంప్రదాయానికి చిహ్నంగా నిలిచింది.ఈ మహోత్సవాన్ని మల్లెల నందు తండ్రి శ్రీశైలం ఆధ్వర్యంలో,ఆలయం ప్రాంగణంలో నిర్వహించబడిన అన్నదాన కార్యక్రమం.విచ్చేసిన భక్తులకు సాదరంగా అన్నదానం చేయడం ద్వారా మానవతా విలువలకు మరోసారి నిదర్శనంగా నిలిచింది.అనంతరం,ఆలయ పునర్నిర్మాణాన్ని వేగవంతం చేసేందుకు చందా,విరాళాల సేకరణ కార్యక్రమం ప్రారంభించబడింది.ఈ పునఃప్రతిష్ట మహోత్సవంలో గ్రామ పెద్దలు,శ్రీ లక్ష్మి చెన్నకేశవ భజన మండలి,గ్రామ యువత మరియు స్థానిక ప్రజలు సంపూర్ణ సహకారంతో పాల్గొన్నారు.ఈ మహోత్సవం ద్వారా భక్తి,భద్రత, ఐక్యత అనే విలువలు గ్రామంలో మరింత బలపడినట్టు ప్రతి ఒక్కరూ అభిప్రాయపడ్డారు.గ్రామ సముదాయ చైతన్యాన్ని ప్రతిబింబించేలా ఈ కార్యక్రమం చరిత్రలో నిలిచిపోతుంది.

## నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరైనకాంగ్రెస్పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలం మాటూరు గ్రామానికి చెందిన శంకరశెట్టి వసంత నాయుడు మనవడు మనమరాలు సాయి, నాగ వర్షిత పంచే నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించిన మధిర మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరం శెట్టి కిషోర్ పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మిరియాల వెంకటరమణ గుప్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రంగా హనుమంతరావు మాజీ శివాలయం కమిటీ చైర్మన్ పాటిబండ్ల సత్యంబాబు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణ రెడ్డి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అద్దంకి రవికుమార్ మండల బీసీ సెల్ అధ్యక్షులు చిలువేరు బుచ్చిరామయ్య ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ధారా బాలరాజు ఆత్మ కమిటీ డైరెక్టర్ దుంప వెంకటేశ్వర రెడ్డి గాంధీ పదం మండల అధ్యక్షులు బోడెపుడి గోపీనాథ్ మాజీ సర్పంచ్ కర్నాటి రామారావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు నిర్మాణారు వంశీకృష్ణ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బానావత్ రమణ నాయక్ యన్నం కోటేశ్వరరావు ఓబుల లక్ష్మారెడ్డి జింకల కోటేశ్వరావు పుట్టా పుల్లారావు దూదేకుల జానీ తదితరులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

# ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే..

-ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్

ప్రజా గొంతుక హైదరాబాద్



రాష్ట్ర ప్రభుత్వం నుండి ముదిరాజ్ కార్పొరేషన్ కు వచ్చే ప్రతి పైసా ముదిరాజ్ పేద బిడ్డలకే అందిస్తానని ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం ఆధ్వర్యంలో సికింద్రాబాద్ టివోలీ గార్డెన్ లో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో ప్రకటించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్ కులస్తుల కోసం ముదిరాజ్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిందని మన ముదిరాజ్ లను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఒక ప్లాట్ ఫామ్ ను ఏర్పాటు చేసిందన్నారు. ఈ ప్లాట్ ఫామ్ ను ప్రతి ముదిరాజ్ బిడ్డ వినియోగించుకొని ఆర్థికంగా, సామాజికంగా ఎదగాలన్నారు.కోకాపేట లో 5 ఎకరాల స్థలం ఉందని ఆ స్థలంలో ముదిరాజ్ భవన్ ను కట్టిస్తానని ఆయన వెల్లడించారు.పార్టీలకతీతంగా ముదిరాజ్ నాయకులంతా ఏకమై ముదిరాజు కులస్తులను ఆర్థికంగా ఎదిగే విధంగా సహాయ సహకారాలు అందించాలన్నారు.ఈ విషయంలో ముదిరాజ్ జర్నలిస్టులు సహకరించి రాష్ట్రంలో ఉన్న పేద ముదిరాజ్ బిడ్డలకు న్యాయం జరిగే విధంగా చూడాలని కోరారు.గత పాలకులు ముదిరాజ్ కులస్తులను విభజించి పాలించారని... అందుకే మనమంతా వెనుక పడ్డామన్నారు.అనంతరం జర్నలిస్టు సంఘం నాయకులు చైర్మన్ బొర్ర జ్ఞానేశ్వర్ ను ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ సమావేశంలో తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం గౌరవ అధ్యక్షులు బలరాం,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టుల సంఘం అధ్యక్షుడు చింతల నీలకంఠం,ప్రధాన కార్యదర్శి బోయిన శ్రీనివాస్,ఉపాధ్యక్షులు గడ్డమీద శ్రీశైలం, గోనెల కుమార్,ఇండస్ట్రీ అధ్యక్షుడు ప్రభాకర్,అడ్వకేట్ ముదిరాజ్ సంఘం వినోద్ కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సుగ్రీవుడు,రాష్ట్ర ముదిరాజ్ జర్నలిస్టు సంఘం నాయకులు సతీష్,శివ,మల్లికార్జున్ , భూమయ్య,శివన్న, హరికుమార్,చింతల శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాండురంగ ముదిరాజ్, నాయకులు ఎల్లంపల్లి నర్సింలు ముదిరాజ్, ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం కుత్బుల్లాపూర్ గౌరవ అధ్యక్షులు బాన్స్వాడ వెంకటేష్ ముదిరాజ్, అధ్యక్షులు జెల్ల శివ ముదిరాజ్, నిరుడి శివ ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# 134వ అంబేద్కర్ జయంతిని వాడవాడనా నిర్వహించాలి: కేఎల్ఆర్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం చిక్కిరి.శ్రీకాంత్




భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్ రావ్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలు మహేశ్వరం నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కోరారు.కందుకూరు, మహేశ్వరం మండలాలు, తుక్కుగూడ, జల్ పల్లి, మీర్పేట్, బడంగ్ పేట, ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లోని అన్ని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించాలని కేఎల్ఆర్ సూచించారు.సీఎం రేవంత్ రెడ్డి గారి హయాంలో తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన ఎస్సీ వర్గీకరణకు మద్దతు తెలుపుతూ... కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ సెల్ నాయకులు పండుగలా జైభీమ్ కార్యక్రమం నిర్వహించాలన్నారు.ప్రజల్లో ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై అవగాహన కల్పించేందుకు ఇంటింటికి కరపత్రాలు పంచాలని కిచ్చెన్న అన్నారు.రేపు తప్పకుండా బూత్ స్థాయి నాయకులు, ఇందిరమ్మ కమిటీలు, గ్రామశాఖ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు సహా అన్ని స్థాయిల లీడర్లు పాల్గొని... అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించాలని మరోసారి స్పష్టం చేశారు.



# యువ చైతన్య సైకిల్ యాత్రను జయప్రదం చేయండి

బోదాసు నరేష్ డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

సోమవారం నుంచి యువచేతన సైకిల్ యాత్ర పోరాటాల పురిటి గడ్డ అయినటువంటి పుట్టపాక గ్రామంలో ప్రారంభమవుతుంది. సైకిల్ యాత్ర ముఖ్య ఉద్దేశం తెలంగాణ రాష్ట్రంలో గంజాయి మాదకద్రవ్యాలు బెట్టింగ్ యాప్ల విద్యార్థులు యువకులు దీని బానిసగా మారుతున్నారు దీన్ని పూర్తిగా నిర్మూలించాలని విద్యార్థులకు యువకులకు చైతన్య పరచాలని చెప్పేసి ఈ యువ చైతన్య సైకిల్ అతను ప్రారంభించడం జరుగుతుంది. గ్రామ గ్రామాన విద్యార్థులు యువకులు ఈ సైకిల్ యాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు గండని లక్ష్మీపతి నత్తి నరేష్ రత్నం శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాసరెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి

దుగ్గొండి మండలం నాచినపల్లి గ్రామం మట్ట అరుణ గణేష్ దంపతుల పుత్రిక స్వర్ణలత మోహన్ వివాహానికి హాజరైఆశీర్వదించారుఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ అజ్మీర ధంజే నాయక్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మాదాసి సాంబయ్య మండల నాయకులు మట్టరాజు నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ బొమ్మినేని భరత్ రెడ్డి మండల యూత్ నాయకులు అమ్మ రోహిత్ మాజీ వార్డ్ మెంబర్ చెన్నూరి అచ్చిరెడ్డి వేముల రవీందర్ రెడ్డి రెమడాల దామోదర్ రెడ్డి ముసుకుల కేశవరెడ్డి పొదిల సతీష్ మెతుకుపల్లి రవీందర్ రెడ్డి మట్ట స్వామి కోట నరేష్ మట్ట బిక్షపతి మట్ట అశోక్ మట్ట మల్లయ్య తదితరులు పాల్గొన్నారు



# ఎంగేజ్ మెంట్ కార్యక్రమం లో పాల్గొన్న..

ఎమ్మెల్యే తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,

మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గడ్డం కృష్ణా రెడ్డి,

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా గొంతుక):

గద్వాల పట్టణంలోని రాం ప్రసాద్ బంకెట్ హల్ లో జరిగిన టీచర్ వెంకటేష్ కుమార్తె అయినా రచన వెడ్స్ సతీష్ కుమార్ ఎంగేజ్ మెంట్ కార్యక్రమానికిహాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసిన గద్వాల శాసన సభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట టీచర్ వీరన్న గౌడ, జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్లు తదితరులు ఉన్నారు.

# ఘనంగా గ్రామ చలో బస్తి చలో కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి పిలుపుమేరకు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో గ్రామ చలో బస్తీ చలో కార్యక్రమం బోనకల్ బిజెపి మండల అధ్యక్షురాలు శ్రీమతి తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావినూతల గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగి శుద్ధి చేయడంతో పాటు విగ్రహం చుట్టూరు ఉన్న చెత్తను ఊడ్చి తొలగించడం జరిగిందని అన్నారు.అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన మహానుభావులనీ అటువంటి మహనీయుడిని కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిపి ముంబైలో జరిగినటువంటి ప్రత్యక్ష ఎన్నికలలో బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఓడించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల బిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవికుమార్, మహిళా మోర్చా నాయకురాలు బెల్లంకొండ సంగీత మండల నాయకులు మల్లాచారి గారు, కోటేశ్వరరావు యువమోర్చా నాయకుడు పరుశురాం ఓబీసీ మోర్చా నాయకుడు పరుశురాం మండలం నాయకులు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల అధ్యక్షుడిగా గుగులోత్ రవీందర్ ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట







వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ మండల కమిటీ అధ్యక్షునిగా గుగులోత్ రవీందర్ నాయక్ మండల ప్రధాన కార్యదర్శిగా బొంత సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ యొక్క ఎన్నిక జాతీయ అధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు ఎలుగండ్ల వెంకటేష్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి ప్రధాన కార్యదర్శి మన్నెం వీరేందర్ రెడ్డి గౌరవ అధ్యక్షుడు గుగులోత్ అమృనాయక్ వరంగల్ జిల్లా ఇంచార్జీ పూర్ణ కుమార్ ల ఆదేశానుసారం చెన్నారావుపేట మండలం జల్లి గ్రామంలో ఆదివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో మండల అధ్యక్ష కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు అనంతరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాట కుమారస్వామి మన్నెం వీరేందర్ రెడ్డిలు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పౌరులకు ఓ వజ్రాయుధం లాంటిదని దానిని ఇచ్చిన పథకాలను సద్వినియోగం పరుచుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటు అయిన అధ్యక్ష కార్యదర్శులు రవీందర్, సురేష్ లు మాట్లాడుతూ ప్రభుత్వంలో అధికారులు ప్రజలకు ఏర్పాటుచేసిన నిధులను సరియైన పద్ధతిలో సద్వినియోగం చేయడం లేదని అలాంటి ప్రభుత్వలకు అధికారులకు ప్రజలకు వారధిగా పనిచేస్తామన్నారు.ఈ అవకాశాన్నిచ్చిన పెద్దలందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుగ్గొండి మండల అధ్యక్షుడు గూడెపు అమరేందర్ నెక్కొండ మండల అధ్యక్షుడు జాటోత్ అనిల్ నాయక్, చెలుకలపెల్లి రాజు, తొగరు బుచ్చిరెడ్డి ,గూగులోత్ వీరన్న, బానోత్ మాంజ్య, మాలోత్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఈత మట్టలు పట్టుకొని హొసన్న జయహో..

గద్వాల జిల్లా ప్రతినిధిఏప్రిల్ 13 ( ప్రజా గొంతుక):

మల్దకల్ మండలం పాల్వాయి గ్రామంలో ఈత మట్టల ఆదివారం సందర్భంగా ఈ నేడు ఎంబీ చర్చి దగ్గర నుంచి సీయోను కల్వరి కొండ వరకు సంఘ.. కాపరి మరియు సంఘ పెద్దల ఆధ్వర్యంలో ఈత మట్టలు పట్టుకొని హొసన్నా జయమే అంటూ.. నినాదాలు చేస్తూ,పాటలు పడుతూ,, వూరేగింపుగా స్త్రీలు,పురుషులు, పిల్లలు, పెద్దలు, సంఘ మంతా వెళ్లడం జరిగింది గ్రామానికి 2 కి మీ దూరంలో గల సీయెను కల్వరి కొండకు వెళ్లి అక్కడ స్థానిక సంఘ కాపరి రెవరెండ్ వి ప్రకాష్ గారు కీర్తనలు పాడి బైబిల్ గ్రంధం చదివి మట్టల ఆదివారం యెక్క ప్రత్యేకతను వివరించి వాక్యము బోదించారు. ఈ కార్యక్రమం లో రెవరెండ్ పాస్టర్ వి. ప్రకాష్ గారు సంఘం పెద్దలు దేవరాజు,అంజనేయులు, రంజిత్ కుమార్,సొలొమోను రాజు, కె దేవరాజు,ప్రసాద్ మరియు పెద్దమనుషులు స్త్రీలు పిల్లలు పాల్గొని దేవుని స్తుతించారు.





# పలు కార్యక్రమాలకు హాజరైన డా.కోట రాంబాబు

ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ముదిగొండ మండలం వల్లభి గ్రామంలో భారత రాజ్యంగా నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం చింతకాని మండలం నామవరం గ్రామంలో తిరుపతి ప్రసాద్ లక్ష్మీ దంపతుల కుమార్తెలు నూతన వస్త్రాలంకరణ వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి శేఖర్ రెడ్డి వలమల నాగేశ్వరరావు వలమల వెంకట్రామయ్య కంచం కోటేశ్వరరావు జిల్లేపల్లి గోవిందరావు పగడాల సత్యనారాయణ పగడాల కొండలరావు మరియు వల్లభి గ్రామ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



# కొనుగోలు కేంద్రాలను వెంటనే అన్ని గ్రామాల్లో ప్రారంభించాలి.

తెలంగాణ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాము.
ప్రజా గొంతుక న్యూస్( ప్రతినిధి) జమ్మికుంట రాజు యాదవ్

జమ్మికుంట జిల్లా వ్యాప్తంగా కొనుగోలు కేంద్రాలు ప్రభుత్వం వెంటనే ప్రారంభించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేల్పూరి రాము ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం రోజు జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో రాము మాట్లాడుతూ కోతలు ప్రారంభించి 15 రోజులు కావస్తున్న ఇప్పటివరకు కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వలన రైతులు వ్యవసాయ మార్కెట్ కు తీసుకువస్తే ఇక్కడ కనీస మౌలిక వసతులు లేక రైతులు ఇబ్బందులకు గురవుతున్నారని పండించిన పంట ఊర్లలో స్థలాలు లేకపోవడం వలన దళారులు కొనుగోలు చేయడం వలన రైతులు నష్టపోవడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి కొనుగోలు సెంటర్లలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వలన త్రాగునీరు, టెంట్లు ఏర్పాటు చెయ్యాలి మరియు వర్షాలు పడే అవకాశాలు ఉంటాయి కనుక ముందు జాగ్రత్తగా రైతులకు తార్ పిన్ పరదాలు అందుబాటులో ఉండే విధంగా ప్రభుత్వమే ఏర్పాటు చేయాలని అలాగే ప్రభుత్వం రైతాంగానికి ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం సన్న వడ్లకు, దొడ్డు వడ్లకు 500 రూపాయల బోనస్ ఇవ్వాలని ప్రతి గింజ ప్రభుత్వమే కొనుగోలు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

# రజకులను బీసీ-ఏ నుంచి ఎస్సీ జాబితాలో చేర్చాలి

నడిమింటి శ్రీనివాస్, గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా నూతన అధ్యక్షులుగా సి.వెంకటేష్ నియామకం, జిల్లాలోని రజకులకు అండగా ఉంటా - సి.వెంకటేష్, దేశవ్యాప్తంగా ఒకే కులవృత్తి చేసే రజకులకు (ధోభీ) ఒకే రిజర్వేషన్ ఉండాలి కాని భిన్న రిజర్వేషన్లు ఉండటం చేత ఆర్థిక రాజకీయ సామాజిక అసమానతలు తలెత్తుతాయని నడిమింటి శ్రీనివాస్అన్నారు. జోగులాంబ గద్వాల జిల్లా ఆలంపూర్ చౌరస్తాలోని మార్కెట్ యార్డు లో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి జిల్లా ఉపాధ్యక్షులు పులికల్ సి.నర్సిములు అధ్యక్షతన 13-4-2025 ఆదివారం ఏర్పాటు చేసిన సభకు జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షులు కేతూరి శివన్న,ఎబిడియంఎస్ ప్రధాన కార్యదర్శి ఇటిక్యాల బండలయ్య,టిఆర్పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కేతూరి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అక్కెనపల్లి గణేష్ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధినాయకుడు రాహుల్ గాంధీ,బీజేపీ పార్టీ 2018 మ్యానిఫెస్టో, యువ గళం పాదయాత్రలో చంద్రబాబు నాయుడు మాటలను, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి, ఎమ్మెల్సీ కవిత పలువురు ఎస్సీ రిజర్వేషన్ పై స్పందించిన వారివారి మాటలను నిలబెట్టుకోవాలని కోరారు. రాజకీయాల్లో చురుగ్గా పనిచేస్తూ ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ తనదైన రీతిలో పరిష్కరిస్తూ ప్రజానాయకుడిగా జోగులాంబ దేవాలయం మెంబర్ గా పనిచేసిన వడ్డెపల్లి మండలం బుడమర్సు గ్రామానికి చెందిన సి. వెంకటేష్ ను ఏకగ్రీవంగా జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులుగా.. ఎన్నుకోవడం జరిగింది.అదేవిధంగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా సి.రాజగోపాల్ , జిల్లా ఉపాధ్యక్షులుగా జమ్మన్ ను రాష్ట్ర అధ్యక్షులుగోపిరజకనియమించడం జరిగింది. నూతనంగా ఎన్నికైన సి. వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలోని రజకులకు అండగా ఉంటానని అన్నారు.సభకు హాజరైన వారిలో ఎల్ఐసి దండు నిరంజన్, బి.బాలకృష్ణ,పి.లక్ష్మణ్ , సి.నగేష్, గోపాల్ , సురేష్,నర్సిములు, మద్దిలేటి,వెంకట్ రాముడు, పెద్ద నర్సింహులు, వెంకటేశ్వర్లు, రమేష్,రవి, రంగన్నలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్జయంతి శోభాయాత్ర

పాల్గొన్న బిఆర్ఎస్ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్,
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రాపురం ఏప్రిల్ 13,



అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని పటేల్గూడా, కిష్టారెడ్డిపేట్, ఐలాపూర్ గ్రామాల్లో హనుమాన్ జయంతి పురస్కరించుకుని ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు ఉత్సాహంగా పాల్గొన్న ఈ యాత్రలో హనుమంతుడి ప్రతిమను ఊరేగింపుగా తీసుకెళ్లారు. మేళతాళాలు, డప్పులు, శంఖధ్వనులతో గ్రామాలు జాతర వాతావరణాన్ని తలపించాయి.ఈ శోభాయాత్రలో బీఆర్ఎస్ యువ నాయకుడు ఐలాపూర్ మాణిక్ యాదవ్ పాల్గొని భక్తులతో కలిసి నడిచారు. ఆయన గ్రామస్తులకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ, సంప్రదాయాలను భావపూర్వకంగా పాటించడం ఎంతో సంతృప్తికరమని తెలిపారు.

# .బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించిన...

- తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ మాజీ చైర్మన్ డా.ఆంజనేయులు గౌడ్,
గద్వాల నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జిబాసు హనుమంతు నాయుడు,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):

ఏప్రిల్ 27న వరంగల్ లో జరిగే బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభకు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని ఆంజనేయులు గౌడ్,బాసు హనుమంతు నాయుడుపిలుపునిచ్చారు. ఆదివారం ఆయన జోగులాంబ గద్వాల జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి వరంగల్ సభ వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,నాగర్ దొడ్డి వెంకట రాములు,బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చక్రధర్ రావు,అంగడి బసవరాజ్,ఆర్.కిషోర్,రవి ప్రకాష్ గౌడ్,బీచుపల్లి,డి.శేఖర్నాయుడు,గంజిపేట రాజు,కురువ పల్ల య్య,తిరుమలేష్,శ్రీరాములు,రామకృష్ణ ముదిరాజ్,మాల మల్లికార్జున్,ముని మౌర్య, నరసింహులు,తిమ్మప్ప, మాల మునిస్వామి,సత్యం,తిరుమలేష్,కృష్ణ,అనిల్,సురేందర్,పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.





# పలు వివాహ వేడుకలలో పాల్గొన్న...

-జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ,
గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక ):

గద్వాల నియోజకవర్గ పరిధిలోని మల్దకల్ మండల పరిధిలోని అమరవాయి,మేకలసోంపల్లి,దాసర్పల్లి,ఉలిగేపల్లి,నేతివానిపల్లి,మల్దకల్, నీలిపల్లి,నాగర్ దొడ్డి గట్టు మండల పరిధిలోని అరగిద్ద, గోర్లఖాన్ దొడ్డి, మాచర్ల, చాగదొణ గ్రామాలలో జరిగిన పలు వివాహ వేడుకలలో జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ హాజరై నూతన దంపతులకు అక్షింతలు వేసి శుభాకాంక్షలు తెలియజేశారు.వీరి వెంట కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, ఎస్.కృష్ణ, పాతపాలెం ఆనంద్ గౌడ్, మాచర్ల వరలక్ష్మి, వెంకటస్వామి గౌడ్, కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఆరగిద్ద నర్సింహులు, బాలకృష్ణ నాయుడు, సిక్కిల మల్దకల్, చిన్న కిష్టన్న,ప్రకాష్,ఆంజనేయులు, అయ్యప్ప, గౌస్, మా బాషా,రహీం,విజయ్,మౌలాలీ,ఊస్సేన్,మహేష్ లు తదితరులు ఉన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పాలతో శుద్ధిచేసిన బిజెపి శ్రేణులు

ప్రజా గొంతుక న్యూస్ రామకృష్ణాపూర్ (ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు రేపుడాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ జయంతి ని పురస్కరించుకొని బీజేపీ రామకృష్ణాపూర్ పట్టణ పార్టీ అధ్యక్షుడు ఠాగూర్ దన్ సింగ్ ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పాలతో శుద్ధి చేసి కొవ్వొతులను వెలిగించి నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జాతీయ కౌన్సిల్ సభ్యులుపురుషోత్తం జాజు పాల్గొనగారాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరుముళ్ల పోశం అంబేద్కర్ జయంతి నిర్వహన కమిటీ జాయింట్ కన్వీనర్ బంగారి వేణుగోపాల్, ముద్దసాని శ్రీనివాస్, కుమ్మరి రామ్ కిషోర్, ముస్తాల ఎల్లేష్, తోట పద్మ, శెట్టి రమేష్, సప్పిడి నరేష్, గుండు రాకేష్,మామిడాల రాజయ్య, జంగపల్లి చంద్రమౌళి టౌన్ కన్వీనర్ సంతోష్ రామ్ నాయక్, కో కన్వీనర్ గా ఓరుగంటి సాయి తదితరులు పాల్గొన్నారు





# నేషనల్ ఫైర్ సర్వీస్‌వారోత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

ఏప్రిల్ 14,1944 సంవత్సరంలో ముంబాయి చూడరేవులో జరిగిన అగ్ని ప్రమాదంలో ముంబాయి ఫైర్ సర్వీస్ వారు విధి నిర్వహణలో 66 మంది తమ ప్రాణాలను కోల్పోయినారు విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారికి గుర్తుగా ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి ఏప్రిల్ 20 వరకు వారం రోజులు నేషనల్ ఫైర్ సర్వీస్ వారోత్సవాలను నిర్వహించడం జరుగుతుంది ఈ వారము రోజులలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తూ అగ్ని ప్రమాదాల నివారణ చర్యలను తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించడం జరుగుతుంది. మంటలను ఏ విధంగా ఆర్పవచున్న డెమో రూపంలో చూపించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చౌటుప్పల్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస ప్రసాద్ మరియు కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల ఉపాధ్యాయురాలు కవిత చే ఫైర్ పోస్టర్లు రిలీజ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఫైర్ ఆఫీసర్ బి శివాజీ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు మరియు ఫైర్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పలకు చేరుకున్న ప్రజా చైతన్య యాత్ర

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రజా చైతన్య యాత్ర ఆదివారం రోజున చౌటుప్పలకు చేరుకున్నది. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు దక్కేటువంటి హక్కులను కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పొందుపరిచిన విధంగా తెలంగాణ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జోగు అంజన్న మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఎండి ఖలీల్ కానుగు వెంకటయ్య గోశిక జగన్ కానుగు శేఖర్ ముదిరాజ్ చిలువేరు కృష్ణ వీరమల్ల యాదయ్యతదితర ఉద్యమకారులు పాల్గొన్నారు



# నూతన మార్కెట్ కమిటీ చైర్మన్ కు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

చౌటుప్పల్ మండల కేంద్రంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన ఉబ్బు వెంకటయ్యకు మరియు వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డికి ,పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసిన షాదీఖానా మాజీ చైర్మన్ ఎండి ఖలీల్ మరియు సిలివేరు కృష్ణ

## చిరస్మరణీయుడు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ సంస్మరణ సభలో పొన్నం

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం ఉదయం కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ సంతాప సభను పార్టీ బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభకు పార్టీ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు కామ్రేడ్ పొన్నం వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ పార్టీ జాతీయ మహాసభలు జరుగుతుండగా గుండెపోటుతో మరణించి పార్టీ నాయకుల హృదయాలలో చిరస్మరణీయులుగా మిగిలారని, ఆయన మరణం పార్టీకి మరియు ఖమ్మం జిల్లా బడుగు బలహీనవర్గాల ప్రజలకు తీరనిలోటని విచారించారు. అనంతరం శ్రీకాంత్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సంతాప సభలో పాల్గొని శ్రీకాంత్ కి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా మాజీ కార్యదర్శులకు సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత బంధం శ్రీనివాసరావు పిల్లలమర్రి అప్పారావు కూచిపూడి మురళి గుగులోతు నరేష్ తెల్లాకుల శ్రీనివాసరావు నిమ్మల రామారావు పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు బోనకల్ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను రావినూతల మాజీ ఎంపీటీసీ గండు సైదులు బోనకల్ మండలం కెవిపిఎస్ నాయకులు కర్లకుంట నరేష్ పార్టీ నాయకులు చేపూరి వెంకటేశ్వర్లు గద్దె రామారావు బూర్గుల అప్పాచారి కొండేటి అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

## వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్ గా ఉబ్బువెంకటయ్య ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథి మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్





చౌటుప్పల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవం కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి హాజరైనారు. నూతన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఉబ్బు వెంకటయ్య,వైస్ చైర్మన్ గా ఆకుల ఇంద్రాసేనా రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమం లో భువనగిరి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యు లు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, నల్లగొండ డీసీసీబి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, పబ్బు రాజు గౌడ్, మాజీ జెడ్పిటిసి చిలుకూరి ప్రభాకర్ రెడ్డిమాజీ ఎంపీపీ తాడూరి వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలలో పాల్గొన్న బిజెపి నాయకులు,

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి రామచంద్రపురం ఏప్రిల్ 13,







ఓల్డ్ రామచంద్రపురం హనుమాన్ ఆలయంలో హనుమాన్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్సీ అంజిరెడ్డి గారు ,బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి , బిజెపి సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, అదేవిధంగా అమీన్పూర్ లో అద్దెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, ఆగారెడ్డి ,అనిల్ చారి ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి ఉత్సవాల్లో కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది, రామచంద్రపురం బొంబాయి కాలనీలో నిఖిల్ బృందం ఆధ్వర్యంలో జరిగిన హనుమాన్ జయంతి వేడుకల్లోనూ కంజర్ల కృష్ణమూర్తి పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో రాజు, జి శ్రీనివాస్, నరసింహ, ఎల్లారెడ్డి ,విజయ్ గౌడ్, యాదయ్య, అరవింద్, మల్లేష్, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు, ఈ సందర్భంగా కంజర్ల కృష్ణమూర్తి గారు మాట్లాడుతూ హిందూ బంధువులందరూ శ్రీరామనవమి వేడుకల్లో పాల్గొన్నంతగా ఉత్సాహంగా హనుమాన్ జయంతి వేడుకల్లోనూ పాల్గొన్నారు అని, ఇకపై జరగబోయే అన్ని వేడుకల్లో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని, ఆ దేవుని ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరుకున్నారు.

# నేడు ఉపముఖ్యమంత్రి మంచిర్యాల

### నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

### మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల ( ఉమ్మడి జిల్లా బ్యూరో మామిడాల రవీందర్)





సోమవారం మంచిర్యాల నియోజకవర్గానికి పలు అభివృద్ధి కార్యక్రమానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్ ఆదివారం తన నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఐబీ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబెద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని చెప్పారు. అలాగే రాళ్ళవాగు పక్కన కరకట్ట నిర్మాణం కు శంఖుస్థాపన తో పాటు పలు పథకాలకు శ్రీకారం చూడతారని తెలిపారు. మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలిస్తారని చెప్పారు. అక్కడి నుంచి ఓపెన్ టాప్ జీప్ లో వాటర్ ట్యాన్క్ , జగదాంబ సెంటర్, మెయిన్ రోడ్, అర్చన చౌరస్తా మీదుగా బహిరంగ సభ స్థలం వరకు ర్యాలీ కొనసాగుతుందని అన్నారు. సభలో కొత్త పథకాలను మంత్రులు ప్రకటించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. మండుటెండలో 40 వేల మంది అభిమానులు సభకు హాజరవుతారని తెలిపారు. క్రమ శిక్షణ కార్యకర్తలు పార్టీకి బలమన్నారు. 85 శాతం మంది రైతులకు రుణమాఫీ జరిగిందని, సన్న బియ్యంకు బోనస్, ఉచిత బస్సుప్రయాణం, ఉచితంగా రెండు వందల యూనిట్ల విద్యుత్ , ఉచితంగా బియ్యం పంపిణీ తో ప్రజలకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చమన్నారు. గత టీఆరెస్ ప్రభుత్వం విచ్చలవిడిగా అప్పులు చేయడం వల్ల ప్రస్తుత ప్రభుత్వం ఆర్థికంగా సతమతమవుతుందన్నారు. డంప్ యార్డు సమస్యకు పరిష్కారం లభిస్తుందని భరోసా ఇచ్చారు. వేంపల్లి లో ఇండస్ట్రీయల్ పార్కు కోసం బలవంతంగా భూములు లాక్కోవడం లేదని వివరించారు. మహాప్రస్థానం మంగళవారం నుంచి వినియోగంలోకి వస్తుందని నిరుపేదలకు ఉచితంగా అంత్యక్రియలు జరిగేందుకు వెసులుబాటు ఇస్తున్నామని తెలిపారు. అక్కడే డెత్ సర్టిఫికెట్ ఇస్తారని అన్నారు. తాను చేసే అభివృద్ధి పథకాలను వక్రీకరిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈసమావేశంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వివాహ వేడుకకు హజరైన మాజీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13( ప్రజా గొంతుక ):



జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలోని అలంపూర్ మండల మాజీ సర్పంచ్, శింగవరం-2అనిత సాయిబాబా కుమారుడు లోకేష్ కుమార్ వెడ్స్ శ్రీసాయి తపస్వీల ఎ.జి.ర్. ఫంక్షన్ హాల్,అలంపూర్ క్రాస్ రోడ్ లో ఆదివారము వివాహ వేడుకకు మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి,రాష్ట్ర నాయకులు వెంకటరాములు, మాజీ గ్రంథాలయ చైర్మన్ పటేల్ విష్ణువర్ధన్ రెడ్డి,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ సవారన్న హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా గొంతుక కవి శీర్షిక అంబేద్కర్...అందరివాడు



అవమానాలెన్నో అధిగమించాడు.. అందరానంత ఎత్తులకు ఎదిగాడు. చెప్పులు కుట్టిన చేతులతోనే చరిత్ర తిరిగా రాయాలన్నాడు...అతడిని బడి మెట్లు గుడి మెట్లు ఎక్కనియ్యలేదు...కానీ గోడకు తాకి వెనుదిరిగిన బంతి వలె భారతదేశ పరిపాలన కొరకు భారత రాజ్యాంగాన్ని లిఖించాడు.. అంటరాని వర్గాలకు రాజ్యాధికారం అందించాడు..గుడికి బడికి దూరమైన వారిని చట్టసభలకు పంపాడు... న్యాయవ్యవస్థలో న్యాయ నిర్ణేతగా ఎదగమన్నాడు... సాటి మనిషిని మనిషిగా చూడాలని కులం ప్రామాణికం కాదని అన్నాడు..అన్ని వర్గాల వారికి సమాన హక్కులు పంచి ఇచ్చిన ప్రపంచ మేధావి అంబేద్కర్...ఎవరన్నారు అంబేద్కర్ కొందరి వాడని,ఆయన ఈ విశ్వానికే అందరివాడు..ఎవరికి అందనంత ఎత్తుకు ఎదిగిన గొప్ప మహానుభావుడు అంబేద్కర్ అని తెలుసుకో.....!!ఘంటసాల పెంటయ్య తెలుగు పండితులు,ఆశ్రమ పాఠశాల కొత్తపల్లి చౌడాపూర్ మండలం, వికారాబాద్ జిల్లా.




# గోల్డెన్ హైట్స్ నూతన

## వెంచర్ బ్రౌచర్ ను విడుదల చేసిన... యువ నాయకుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి,

ప్రజా గొంతుక న్యూస్

మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మెన్ గడ్డం కృష్ణ రెడ్డి,గద్వాల జిల్లా కేంద్రంలో రాఘవేంద్ర కాలనీలో గోల్డెన్ హైట్స్ అధినేత సయ్యద్ ఇబ్రహీం ఏర్పాటు చేసిన వెంచర్ కు సంబంధించిన బ్రౌచర్ ను స్థానిక గద్వాల శాసనసభ్యులు బండ్ల క్రిష్ణ మోహన్ రెడ్డి గ తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి విడుదల చేశారు.ముందుగా వెంచర్ యజమాని సయ్యద్ ఇబ్రహీం కి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బండ్ల సాయి సాకేత్ రెడ్డి గారికి వెంచర్ యజమాని శాలువా తో సత్కరించారు.బండ్ల సాయి సాకేత్ రెడ్డి వెంట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, పాగుంట నవీన్ కుమార్ రెడ్డి, ఎంఆర్ఎఫ్ వెంకటేష్లు తదితరులు ఉన్నారు.




## మత్తు రహిత సమాజ స్థాపన కొరకు కృషి రాచకొండ ప్రభాకర్ ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ ఆదివారం సందర్భంగా జరిగే వారసంతలో మత్తు బారినపడి జీవితాలను నాశనం చేసుకుంటున్న యువతకు సందేశాలతో కనివిప్పు కలిగిస్తూ మత్తు రహిత సమాజ స్థాపన కొరకు తన వంతు కృషి చేస్తున్న సూర్యాపేట జిల్లా మద్దిరాల మండలం గోరంట్ల ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రాచకొండ ప్రభాకర్ జాతరలు ఉత్సవాలు వారంతపు సంచలలో రద్దీగా ఉన్న ప్రాంతాల్లో మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తూ ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నారు. మద్యపానం ధూమపానం ఆరోగ్యానికి హానికరం డ్రగ్స్ వద్దు ప్రాణమే ముద్దు నో డ్రగ్స్ సేవ్ లైఫ్ అంటూ కరపత్రాలతో చేతులు మైకుని పట్టుకొని విచిత్ర వేషాధారణతో వినూత్నంగా ఆదివారం సెలవు దినాలలో ప్రత్యేకంగా చొరవ తీసుకొని ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.




# చిరస్మరణీయుడు కామ్రేడ్ యర్రా శ్రీకాంత్‌సంస్మరణ సభలోపొన్నం

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి మంద అశోక్

బోనకల్ మండల కేంద్రంలోని సిపిఎం ఆఫీసు నందు ఆదివారం ఉదయం కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ సంతాప సభను పార్టీ బోనకల్ మండల కార్యదర్శి కిలారు సురేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సంతాప సభకు పార్టీ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు కామ్రేడ్ పొన్నం వెంకటేశ్వరావు ముఖ్యఅతిథిగా హాజరైనారు. పొన్నం వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కామ్రేడ్ యర్రా శ్రీకాంత్ పార్టీ జాతీయ మహాసభలు జరుగుతుండగా గుండెపోటుతో మరణించి పార్టీ నాయకుల హృదయాలలో చిరస్మరణీయులుగా మిగిలారని, ఆయన మరణం పార్టీకి మరియు ఖమ్మం జిల్లా బడుగు బలహీనవర్గాల ప్రజలకు తీరనిలోటని విచారించారు. అనంతరం శ్రీకాంత్ చిత్రపటానికి పూలతో నివాళులర్పించారు. ఈ సంతాప సభలో పాల్గొని శ్రీకాంత్ కి నివాళులర్పించిన వారిలో పార్టీ జిల్లా మాజీ కార్యదర్శులకు సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా రాజకీయ విద్యా విభాగం నాయకులు పల్లా కొండలరావు మండల కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సునీత బంధం శ్రీనివాసరావు పిల్లలమర్రి అప్పారావు కూచిపూడి మురళి గుగులోతు నరేష్ తెల్లాకుల శ్రీనివాసరావు నిమ్మల రామారావు పార్టీ సీనియర్ నాయకులు చలమల హరికిషన్ రావు సిఐటియు బోనకల్ మండల కన్వీనర్ బోయినపల్లి వీరబాబు బోనకల్ శాఖ కార్యదర్శి ఉప్పర శ్రీను రావినూతల మాజీ ఎంపీటీసీ గండు సైదులు బోనకల్ మండలం కెవిపిఎస్ నాయకులు కర్లకుంట నరేష్ పార్టీ నాయకులు చేపూరి వెంకటేశ్వర్లు గద్దె రామారావు బూర్గుల అప్పాచారి కొండేటి అప్పారావు తదితరులు నివాళులర్పించారు.

# ఘనంగా గ్రామ చలో బస్తి చలో కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి మంద అశోక్



భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు గంగాపురం కిషన్ రెడ్డి పిలుపుమేరకు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో గ్రామ చలో బస్తీ చలో కార్యక్రమం బోనకల్ బిజెపి మండల అధ్యక్షురాలు శ్రీమతి తాళ్లూరి హానిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనటువంటి భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావినూతల గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగి శుద్ధి చేయడంతో పాటు విగ్రహం చుట్టూరా ఉన్న చెత్తను ఊడ్చి తొలగించడం జరిగిందని అన్నారు.ఆదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన మహానుభావుడని అటువంటి మహానీయుడిని కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిపి ముంబైలో జరిగినటువంటి ప్రత్యక్ష ఎన్నికలలో బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఓడించడం జరిగిందని అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్ మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు మాజీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల బిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారావు ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవికుమార్, మహిళా మోర్చా నాయకురాలు బెల్లంకొండ సంగీత మండల నాయకులు మల్లాచారి గారు, కోటేశ్వరరావు యువమోర్చా నాయకుడు పరుశురాం ఓబీసీ మోర్చా నాయకుడు పరుశురాం మండలం నాయకులు శాస్త్రి తదితరులు పాల్గొన్నారు

# రవాణా రంగ కార్మికులకు సంక్షేమ

## బోర్డుకొరకు ఐక్యం గా పోరాడుదాం. ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 13)సూర్యాపేట:




లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ సామాజిక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు జాతీయ కార్మిక సంఘాల పిలుపు మేరకు మే 20 జరిగే దేశ వ్యాపిత సార్వత్రిక సమ్మె కు రవాణా రంగ కార్మికులు సన్నద్ధం కావాలని తెలంగాణ పబ్లిక్ %డ%ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్(సీఐటీయూ అనుబంధం) సూర్యాపేట జిల్లా కార్యదర్శి యం. రాంబాబు. కార్మికులకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ లో జిల్లా కమిటీ సమావేశం సట్టు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ20 సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ..24 గంటలు సరుకులను, ప్రయాణికులను చేర వేయటంలో రవాణా కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నా, వారి ప్రాణాలకు భద్రత లేదన్నారు.అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు భారీ గా తగ్గినా మన దేశం లో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడి గా పెంచిందని అన్నారు.జాతీయ రహదారులపై రవాణా కార్మికులకు వసతులతో కూడి న సదుపాయాలు ఏర్పాటు చెయ్యాలని అన్నారు. ప్రమాదాల నియంత్రణ కొరకు రోడ్ల విస్తరణ, రోడ్ల విభజన జరగాలన్నారు. మే 20సమ్మె జయప్రదానికి కార్మిక వర్గంలో విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. ఈ సమావేశం లో జిల్లా నాయకులు వజ్జ సైదయ్య, జూలకంటి కిషోర్ కుమార్, బి. సుధాకర్, జి. రమేష్, వి. లక్ష్మన్,బి. శ్రీకంట్లం ఆర్. శ్రీనివాస రెడ్డి, సత్యనారాయణ, లింగయ్య, కరీం, రవి, జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బేతెస్థ మట్టల ఆదివారపు పండుగ

బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపకులుబిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా



ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 13)సూర్యాపేట : స్థానిక ఖాసింపేట 4వ వార్డు నందు బేతెస్థ చర్చి నందు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా ఆధ్వర్యంలో ఘనంగా బేతెస్థ మట్టల ఆదివారపు పండుగ సందర్భంగా 1000 మంది క్రైస్త భక్తులతో ఊరేగింపు నిర్వహించారు. బిషప్ దుర్గం ప్రభాకర్ పండుగనుద్దేశించి మాట్లాడుతూ మట్టల ఆదివారం, లేదా మ్రానికొమ్మల (పామ్ సండే) అనేది క్రిస్టియన్ కదిలే విందు ,ఇది ఈస్టర్ ముందు ఆదివారం వస్తుందనీ . ఈ విందు జెరూసలేంలోకి క్రీస్తు విజయవంతమైన ప్రవేశాన్ని జ్ఞాపకం చేస్తుందని , ఈ సంఘటన నాలుగు (కానానికల్) సువార్తలలో ప్రతిదానిలో ప్రస్తావించబడిందనీ.పామ్ సండే పవిత్ర వారం మొదటి రోజును సూచిస్తుంది.పామ్ సండే, లేదా ఆర్థడాక్స్ చర్చిలలో పిలవబడే విధంగా జెరూసలేంలోకి ప్రభువు ప్రవేశం , ప్రార్థనా సంవత్సరంలోని పన్నెండు గొప్ప విందులలో ఒకటి . పామ్ సండే ముందు రోజు, లాజరస్ శనివారం , విశ్వాసులు తరచుగా ఆదివారం ఊరేగింపు కోసం సిద్ధం చేయడానికి తాటపత్రాలను శిలువలుగా వేయడం ద్వారా సిద్ధం చేస్తారు. చర్చిలోని ఉరి మరియు వస్త్రాలు పండుగ రంగులోకి మార్చబడతాయి సాధారణంగా ఆకుపచ్చ. లాజరస్ పునరుత్థానం క్రీస్తు పునరుత్థానం యొక్క పూర్వరూపం అని సూచిస్తుంది. ప్రధాన స్రవంతి క్రైస్తవ మతం యొక్క అనుచరులకు, ఇది ఈస్టర్టైడ్ రాకకు ముందు ఉన్న క్రైస్తవ గంభీరమైన లెంట్ సీజన్‌లో చివరి ఆదివారం పియట్రో లోరెంజెట్టి ద్వారా జెరూసలేంలోకి క్రీస్తు ప్రవేశం గాడిదపై నగరంలోకి ప్రవేశించడం అనేది గుర్రంపై యుద్ధానికి దిగుతున్న రాజుగా కాకుండా శాంతి రాకను సూచిస్తుంది.



చాలా ప్రార్థనా చర్చిలలో, పామ్ సండే అనేది తాటి కొమ్మలను, ఈత కొమ్మలు, ఖర్జూర కొమ్మలు (లేదా ఇతర స్థానిక చెట్ల కొమ్మలను) ఆశీర్వదించడం మరియు పంపిణీ చేయడం ద్వారా జరుపుకుంటారు , ఇది క్రీస్తు జెరూసలేంలోకి వెళ్లినప్పుడు అతని ముందు చెల్లాచెదురుగా ఉన్న తాటి కొమ్మలను సూచిస్తుంది బి సిరియాక్ క్రైస్తవ మతంలో దీనిని తరచుగా పిలుస్తారు యేసు యెరూషలేములో ప్రవేశించినప్పుడు జనసమూహం పలికిన బైబిల్ పదాల ఆధారంగా ఓషానా లేదా హోసన్నా ఆదివారం అనీ అన్నారు. ఈ కార్యక్రమం లో పాల్వాయి అజయ్, యడవల్లి యేసుపాదం, పేతురు, మామిడి యాకోబు, మామిడి ఉపేందర్, కుంచం వెంకన్న, వల్లెపు సురేష్, చందర్ రావు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీ సన్నాహక వమావేశం

### ముఖ్యఅతిథి కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మునుగోడు మాజీఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

చౌటుప్పల్ మండలం దామర బాలాజీ ఫంక్షన్ హాల్ లో రేపు అనగా14-04-2025 సోమవారం ఉదయం10:00 గంటలకు..ఈ నెల 27.న వరంగల్ లొ జరుగు.బిఆర్ఎస్ పార్టీ రజోత్సవ సమావేశం సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాలమాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిపార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి విచ్చేయుచున్నారు.కావున బిఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు. చైర్మన్లు మాజీ చైర్మన్లు.పార్టీ ప్రతినిధులు.వివిధ అనుబంధ సంఘ నాయకులు,పార్టీ అభిమానులు,యువజన విద్యార్థి..నాయకుల సీనియర్ నాయకులు అందరూ హాజరు కావాల్సిందిగా చౌటుప్పల్ బిఆర్ఎస్ పార్టీ మండలఅధ్యక్షులు గిర్కటి నిరంజన్ గౌడ్ తెలియజేశారు.

## అంబేద్కర్ జయంతివేడుకలుఘనంగా జరుపుటకై.

### నడిగడ్డ హక్కుల పోరాట సమితి తరపున గద్వాల జిల్లా ప్రజల అందరికీ ఆహ్వానం.

గద్వాల్ జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలో రేపు ఉదయం 8గంటలకు మహనీయుడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌక్ సర్కిల్ నందు జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ అధ్యక్షతన అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించబడును. కావున ఈ కార్యక్రమానికి నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా నాయకులు అన్ని మండలాల మరియు గ్రామాల అధ్యక్షులు,ఉపాధ్యక్షులు,కార్యదర్శిలు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయగలరని ఆయన కోరారు.

## ఈద్ మిలాప్ శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్)





రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం జల్పల్లి మున్సిపాలిటీ, జల్పల్లి సిద్ధార్థ యువజన సంఘం లో జమైతే ఇస్లాం హింద్ వాదే ఏ హుదా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈద్ మిలాప్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రా రెడ్డి ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిముస్లిం సోదరులకు ఈద్ మిలాప్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, సామాజిక సమైక్యత, మత సామరస్యము పరిరక్షించేందుకు,.. దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో మత పెద్దలు, మాజీ కోఆప్షన్ సభ్యులు సూరెడ్డి కృష్ణారెడ్డి, , జల్పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్. యంజాల జనార్ధన్,. హమీద్ షర్ఫుద్దీన్, యూత్ వింగ్ అధ్యక్షులు యంజాల అర్జున్, సీనియర్ నాయకులు షేక్ అఫ్జల్, బాదర్, సయద్ పటేల్, మతిన్ పటేల్, సయ్యద్ ఇంద్రిస్, జల్పల్లి మున్సిపాలిటీ సోషల్ మీడియా కన్వీనర్ శ్రీ. సయద్ అబ్బాస్ స్థానిక నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సినిమా రంగంలో రాణిస్తున్న సింగిరెడ్డిపాలెం వాసి

ప్రజా గొంతుక న్యూస్, (ఏప్రిల్ 13)సూర్యాపేట:

సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం సింగిరెడ్డి పాలెం గ్రామానికి చెందిన నటుడు నితిన్ భోగరాజు సినిమా రంగంపై ఆసక్తితో మొదట్లో చిన్న చిన్న షార్ట్ ఫిలిమ్స్ సమాజానికి పోయి పదేవి చేయడం జరిగింది. అంతేకాకుండా తన అంతిమ లక్ష్యం వెండితెరపై కనిపించడం లక్ష్యంగా పెట్టుకుని హైదరాబాద్ కి వెళ్లి ఒడిదుడుకులు ఎదుర్కొని పట్టు వదలకుండా నటనపై శిక్షణ పొంది అంతిమంగా అమృత సత్యనారాయణ క్రియేషన్స్ బ్యానర్ లో డైరెక్టర్ తిరుపతి పలె హీరో అవినాష్ వర్మ వారి కాంబినేషన్లో వచ్చిన చిత్రం జగమెరిగిన సత్యం చిత్రం లో ప్రతి నాయకుడు పాత్ర పోషించారు . ఈ చిత్రం ఈనెల 18 న సినిమా ధియేటర్లో రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నితిన్ స్నేహితులు తల్లిదండ్రులు బంధువులు సింగరేడ్డి పాలెం గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ సినిమా రంగంలో ఇంకా బాగా రాణించాలని కోరుకుంటున్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి అభిషేకం

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):







బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని కులకచర్ల మండల కేంద్రంలో పెద్దగెట్ ప్రధాన చౌరస్తాలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి బీజేపీ నాయకులు అభిషేకం చేశారు.మరియు చుట్టుపక్కల పరిసరాలను శుభ్రం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో దిశ అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకిరామ్,బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్,మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు,ఓబిసి మోర్చా మండల అధ్యక్షులు చలివేంద్రం మహేష్,మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్,గిరిజన మోర్చ మండల అధ్యక్షులు మహేష్ నాయక్,జిల్లా నాయకులు గాదె మల్లేష్,సీనియర్ నాయకులు శంబు లింగం తదితరులు పాల్గొన్నారు.



## షాద్‌నగర్‌లో ఢిల్లీ పబ్లిక్ స్కూల్

### ప్రారంభోత్సవంప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి



ప్రజా గొంతుక/షాద్ నగర్

షాద్‌నగర్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలో నూతనంగా స్థాపించబడిన ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి యాజమాన్యం ఆహ్వానం మేరకు స్కూల్‌ను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, “ప్రతిఒక్కరూ నాణ్యమైన విద్యను పొందాలన్న లక్ష్యంతో ఇలాంటి ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థలు రాయితీగా వస్తుండటం శుభసూచకం. ఈ స్కూల్ షాద్‌నగర్ విద్యా రంగాన్ని కొత్త దిశగా తీసుకెళ్లాలి” అని పేర్కొన్నారు.ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకుడు బి.ఎస్. సుధీర్, ఢిల్లీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ వెంకట రమణ, యాజమాన్యం సభ్యులు దినేష్ సాగర్, చంద్రశేఖర్, నిజాం, మల్లేష్, అజ్జు, అన్వారీ రాజు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో విద్యార్థుల మేలుకోసం తీసుకున్న కొత్త ఆరంభంగా మారింది.

## గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యం

### మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్





ప్రజాగొంతుక,చౌడాపూర్:

ఆదివారం రోజున మండల పరిధిలోని మరికల్ గ్రామం లో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చౌడాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏల్పటి అశోక్ కుమార్,స్థానిక నాయకులతో కలిసి సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్పటి అశోక్ కుమార్ మాట్లాడుతూగ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు.ప్రతి పల్లెకు మెరుగైన రవాణా సౌకర్యాన్ని కల్పించడానికి కృషి చేస్తున్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు శివకుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు నరేంద్ర ప్రసాద్,నర్సింలు,మల్లేష్,పాండు,గణేష్,రాజు,రామాంజనేయులు,వెంకటయ్య,విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి కుట్రపూరిత రాజకీయాన్ని తిప్పికొడదాం....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం గత వారం రోజుల నుండి ఎండను సైతం లెక్కచేయకుండా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాల్లో పాదయాత్ర కార్యక్రమం చేపట్టారు.రాజ్యాంగాన్ని కాపాడుకోవడం మన బాధ్యత అని బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి అన్నారు.జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం గంగాపురం, ఆలింపురం, కొడవటూర్, బసిరెడ్డిపల్లి గ్రామలలో జై బాపు జై భీమ్,





జై సంవిధాన్ , రాజ్యాంగ పరిరక్షణ కార్యక్రమం నీబచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నల్లనాగుల శ్వేతా వెంకన్న, మండల ఇంచార్జ్ ఆగం రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి గ్రామాలలో పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బిజెపి రాజ్యాంగంపై చేస్తున్న కుట్రలను తిప్పుకొడుతూ రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రతిజ్ఞలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిన్నింటి కావ్య రెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు ఎద్దు హరీష్, ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, జిల్లా నాయకులు జిల్లా సందీప్ ,జంగిటి విద్యానాథ్, ఇజ్జగిరి రాములు, మాసాపేట రవీందర్ రెడ్డి, ఎండి మసూద్, ఆముదాల మల్లారెడ్డి, నిమ్మ కరుణాకర్ రెడ్డి, మేకల ఉపేందర్ రెడ్డి ,నల్ల మహేందర్, నజీర్, అఖిల్ మాల, కొండా హరి కృష్ణ, పలు గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి:

ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు

బరువుల,బాధ్యతల మోతలను
బల బలాలను వివరించుకున్న
బలుపెక్కిన మూస వాదుల విచ్చిన్నమే
భిన్నత్వంలో ఏకత్వం ఎరుగని
ఎత్తయిన ఎత్తుల
సాక్షాలకు సరిలేని
సమాధానం వెతికిన
వెలుగుల వ్యవస్థకు
మెరుగులు దిద్దిన
మానవత్వం నిండిన
మెండైన నాయకుడు

బ్రతకడానికి బాహ్య
దారుఢ్యపు సుఖానికి
మనుషులను మార్మోగుతున్న
తరగతుల గతికి
తరాల తరాలుగా తలంపులకు
నోచుకోని
తారతమ్యపు సంఘాలను
తరిమితన్నే తార్కాణం
రుచుల రీతులను
అక్షరపు ఆనవాళ్లను
జీవితపు అనుభవాలకు
జీవం నింపిన జగజ్జీత
నిర్ణయాలు వెలిగించిన
సమానత్వం సరైన
పదాన్ని జోడించిన
సాహసోపేతమైన
సచీలమైన సమాధానం
సంధించిన సమాజపు
సరిలేని మానవతావాది

పుడమిపై పునరు జీవం
ప్రత్యామ్నాయం
పరిణయాల పురోగతి
పరిచయం తెలవని
ప్రపంచం పసిగట్టిన
పుట్టకతో ప్రమాదం
గంటికల పొత్తు పోసిన
భారతీయ మహోన్నతకు
మసిపూసిన మాయాజాలం
ముసుగు ధరించిన
మూరు?ల వాదమే
కుంపటిలను రాజేసిన
కులవాదం కంచెలను
కడిగిన కర్మయోగి

పరాయి దేశం పరిపాలనపై
పరిపక్వతతో పోరాటం
మిన్నంటేన మహోద్యమాల
వేదికలు వెల్లువెత్తిన
ఓటమిల వైఫల్యాలను
కుంగిపోయిన కలహాల
కళంకితుల కఠినమైన
కటోర నియమాల
కనిష్ట కవుల కల్పితాలే
ఆనవాళ్ళ ఆచారాలను
ఆనుకొని ఉన్న మనుషుల
మనసుకు చలించని
చెడుల చరిత్రలపై
ముఖచిత్రం ముద్రించిన
ముల్లోకముల ముడులను
విప్పిన విజ్ఞాన విజేత

అక్షరానికి నోచుకోని
అసభ్యకరమైన వాదం
ఆనవాళ్లు రాజ్యమేలుతున్న
ఆకలి కేకల పునాదులపై
పదాల పరంపరను
పరీక్షల పద్ధతుల
మహారాష్ట్ర మట్టి నుండి
వెల్లు వెతిన మొలకెత్తిన
ప్రపంచం ప్రాధాన్యాలను
పరిచయం చేస్తున్న
జ్ఞానుల నాణ్యమైన
విశ్వవిద్యాలయాల మెలకువల
మేలైన సమయాన్ని
మెరుగైన వ్యవస్థకై
తరించిన క్షణాల
తారగాని చెరగని
న్యాయ కోవిదుడు
నివ్వరా పోతున్న ప్రపంచానికి
నిలువెత్తు సమాధానాలు చూపి
సంఘటితం శక్తుల సంవాదం
నిలబెట్టిన నిలువెత్తు గాయాల
అక్షరం అందించిన ఆణిముత్యం
సాటిలేని సహజమైన ఆలోచనల
ప్రేరేపితం ప్రజ్వల అను మోగించిన
ప్రపంచ జ్ఞాని ముందుంచిన
మేలైన నిర్ణయాల నియమాలతో
సాగించే ప్రతి అడుగును
నడక నేర్చుకుంటున్న నరుడు
నేలపై నడయాడాలని
నలుగురు కలిసి నాణ్యమైన
సంగమాల సాటింపు
మోగించాలని మానవ రూపంలోనీ
మనుషులకు భారతరత్న
బరువును పెంచిన
ప్రపంచ విజ్ఞాన దినోత్సవము
బలం లేని జీవుల ఆరాధ్య దైవం
బాబాసాహెబ్ అంబేద్కర్ కు
పసి మనసుతో పదాలను
అల్లిన సాటిలేని సహృదయంతో
పుట్టినరోజు శుభాకాంక్షలు!

ఇట్లు,
రేఖల ప్రభాకర్
డి ఈ ఈ





## కీర్తిశేషులు తానిపర్తి కాంతారావుకు నివాళులర్పించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు ఎలిగేడు మండలం సుల్తాన్పూర్ గ్రామంలో ఆదివారం తానిపర్తి కాంతారావు కుటుంబాన్ని ఎమ్మెల్యే విజయ రామారావు పరామర్శించి చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులర్పించారు ఎమ్మెల్యే మాట్లాడుతూ తానిపర్తి కాంతారావు గొప్ప కమ్యూనిస్టు నాయకుడని విద్యార్థి దశలోనే రజాకర్లకు వ్యతిరేక ఉద్యమంలో ఉన్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటేశ్వరరావు కాంతారావు కుమారులు తానిపర్తి సత్యనారాయణ రావు, రవీందర్ రావు దామోదర్ రావు, మహేంద్ర రావు, రంగారావు తదితరులు పాల్గొన్నారు



కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళ నాయకురాలు పద్మ మంజుల అనారోగ్యం(కాలుకు ప్యాచర్) కారణంగా తమ్మడపల్లి గ్రామంలో వారి ఇంటికి వెళ్లి బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్ రెడ్డి పరామర్శించారు.



## అంజన్న జయంతి ఉత్సవాలు విజయవంతం పై హర్షం

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం ముత్యంపేట కొండగట్టు శ్రీ ఆంజనేయ దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్ ఇప్పపల్లి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ కొండగట్టులో ఈనెల 11 నుండి 13 వరకు శ్రీ ఆంజనేయ స్వామి వారి చిన్న హనుమాన్ జయంతి అత్యంత వైభవంగా జరిగినది. శ్రీ స్వామివారి దర్శనార్థం సుమారు రెండు లక్షల మంది భక్తులు వచ్చి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం వారు మరియు ఇతర ప్రభుత్వ శాఖ సమన్వయంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఘనంగా నిర్వహించబడినది. కావున జయంతి ఉత్సవాలకు సహకరించిన జిల్లా కలెక్టర్, జగిత్యాల ఎస్పీ, వివిధ జిల్లా స్థాయి అధికారులు వివిధ ప్రభుత్వ శాఖలు,రెవెన్యూ శాఖ,పంచాయతీరాజ్ శాఖ, పోలీస్ డిపార్టుమెంట్, వైద్య ఆరోగ్యశాఖ, ఫైర్ శాఖ, విద్యుత్ శాఖ, మిషన్ భగీరథ వాటర్ సప్లై స్వచ్ఛంద సంస్థలు, సేవా సమితి సభ్యులు మరియు వివిధ దేవాలయాల నుండి వచ్చిన డిప్యూటేషన్ సిబ్బంది, బ్యాంకు సిబ్బందికి, పాత్రికేయులకు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా వారికి సేవలు అందించినందుకు గాను ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసిన ఉత్సవ కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు దొంగ ఆనంద రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, మల్లీశ్వరి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యం శంకర్,డైరెక్టర్లు లక్ష్మణ చారి,లక్ష్మ రెడ్డి,ప్రకాష్ రెడ్డి,బాపు రెడ్డి, అంజయ్య,రాజేశ్వరి,అజయ్ రెడ్డి,రాజేష్, దిలీప్, హన్మంత్,నర్సింగం, ఎన్ఎస్ యు ఐ మండల అధ్యక్షుడు కోరేపు వెంకటేష్, నేరెళ్ల సతీష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పట్టణంలోని 24 వ వార్డు సీతారాంపురం లో ఆదివారం నాడు ఉదయం ఖమ్మం కు చెందిన సంకల్ప స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తలసీమియా వ్యాధితో భాదపడుతున్న చిన్నారుల కోసం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరం లో స్థానిక యువత స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సంస్థ నిర్వాహకుల పి, రవిచందర్ మాట్లాడుతూ తమ సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన చిన్నారుల కోసం రక్తదానం శిబిరాలు నిర్వహించి చిన్నారులకు కావలసిన రక్తం అందిస్తున్నామని, అలాగే వ్యాధితో బాధపడుతున్న చిన్నారులకు కావలసిన మందులను దాతల సహకారంతో అందజేస్తున్నామని చెప్పారు. సూర్యాపేట జిల్లా లో దాదాపుగా 25 మంది చిన్నారులకు తమ సంస్థ ద్వారా సహకారం అందిస్తున్నామని వారు తెలిపారు. సూర్యాపేట 24 వ వార్డు సీతారాంపురంకు చెందిన సఫియా అనే 13 ఏళ్ల అమ్మాయి తలసీమియా వ్యాధితో బాధపడుతుంది... ఆమె తల్లిదండ్రులు మీడియా తో మాట్లాడుతూ ప్రతి నెల రెండు సార్లు తమ పాపకు 250 ఎంఎల్ ఏబింవిఇ గ్రూప్ రక్తం ఎక్కించాలని, ఖమ్మం కు చెందిన సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వారి సహాయంతో రక్తం ఎక్కిస్తున్నామని చెప్పారు. మంచి మనసున్న దాతలు మాకు సహకరించగలరని , రక్తదానం చేసి ఇటువంటి చిన్నారులకు ప్రాణదానం చేయాలని చిన్నారి సఫియాకు అండగా నిలవాలని పాప తల్లిదండ్రులు రఫి సుల్తానాలు మీడియా కు తెలిపారు. తాము ప్రతి నెల ఖమ్మం వెళ్లి పాపకు రక్తం ఎక్కిస్తామని, సూర్యాపేట జిల్లా లో దాతలు తమకు సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు. స్థానికంగా చిన్నారి సఫియాకు అండగా నిలవాలనుకునే దాతలు వారి ఫోన్ నంబర్ కు 7569885808, 6281450558 ను సంప్రదించాలని కోరారు. కార్యక్రమం లో టెక్నీషియన్ తిరుపతి, సిబ్బంది లోకేష్ వికాస్, కిషోర్, తదితరులు పాల్గొన్నారు